జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 27 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 257 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సీఎం చంద్రబాబు ఆదేశాలతో పొగాకు కొనుగోళ్లలో
# పెరిగిన వేగం

- హెచ్బీబర్లే పొగాకు 75 మిలియన్ కేజీల దిగుబడి
- ఇప్పటికే 21 మిలియన్ కేజీల కొనుగోళ్లు
- ఇంకా రైతుల వద్ద 54 మిలియన్ కిలోల నిల్వలు
- పొగాకు అమ్మకాలను సమీక్షించేందుకు కంట్రోల్ రూమ్ నెంబర్‌ను 0863-2358531 ప్రభుత్వం ఏర్పాటు
- కొనుగోలుపై అన్ని పొగాకు కంపెనీలకు ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారు
- కొనుగోళ్లపై ప్రతి రెండు రోజులకు ఒకసారి తనకు నివేదించాలని అధికారులకు ఆదేశించారు.



**అమరావతి**

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో పొగాకు కొనుగోళ్లలో వేగం పెరిగింది. పొగాకు రైతుల సమస్యలపై ఈ నెల(మే) 16వ తేదీన అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం సమీక్ష అనంతరం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. హెచ్బీబర్లే పొగాకు 75 మిలియన్ కేజీల దిగుబడి రాగా.. ఇప్పటికే 21 మిలియన్ కేజీల కొనుగోళ్లు జరిగాయి. ఇంకా రైతుల వద్ద 54 మిలియన్ కిలోల నిల్వలు ఉన్నాయి. ఈ నిల్వల్లో - మిగతా3లో

## ప్రపంచానికి భారత్ పవర్ చూపించాం

- మేడిన్ ఇండియా వస్తువులు ఉపయోగించాలి..వారి అభివృద్ధికి పాటు పడాలి
- రాజకీయ ప్రయాణంలో మే 26 ముఖ్యమైన రోజు
- రైల్వే రంగానికి కొత్త శక్తి
- ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక చర్య కాదు
- ఇది మన భారతీయ విలువలు, భావాల వ్యక్తీకరణ



## పవన్ చేతులమీదుగా అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన


- మంత్రి కందుల దుర్గేష్
- మొదటి దశలో టెండర్లు పూర్తయ్యాయి
- ప్రాజెక్టుకు రూ.97కోట్లు ఖర్చు అవుతుందని అంచనా
- అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తాం

**రాజమహేంద్రవరం**

జూన్ మొదటివారంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన జరుగుతుందని ఏపీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మొదటి దశలో టెండర్లు పూర్తయ్యాయని, ప్రాజెక్టుకు రూ.97కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశామన్నారు. 2027 నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని తెలిపారు. అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో 21 పుణ్యక్షేత్రాల వద్ద పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## జడ్జి నోట్ల కట్టల వ్యవహారం.. ఆ లేఖలో వివరాలను బహిర్గతం చేయలేం

- కోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ రూపొందించిన నివేదికను బహిర్గతం చేయడం కుదరదు
- అందులో విషయాలను బహిర్గతం చేయాలంటూ ఆర్టీఐ వ్యవస్థ ద్వారా న్యాయస్థాన సమాచార అధికారికి దరఖాస్తు



## కొత్త చరిత్రకు నాంది.. కడప మహానాడుపై లోకేష్ మార్క్



**కడప**

కడప జిల్లాలో మంగళవారం నుంచి జరగబోయే తెలుగు దేశం పార్టీ మహానాడుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున మహానాడుకు తరలివస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌తో పాటు పార్టీకి చెందిన అగ్ర నేతలు అందరూ కడపకు చేరుకున్నారు. రేపటి నుంచి ప్రారంభం కాబోయే కడప మహానాడుపై మంత్రి లోకేష్ మార్క్ కనిపించనుంది. పార్టీకి కొత్త లుక్ తెచ్చేలా సిక్స్ పాయింట్ ఫార్ములాలను ఆయన రూపొందించారు. తెలుగు జాతి - విశ్వ ఖ్యాతి, స్త్రీ శక్తి, పేదల సేవలో, యువగళం, అన్నదాతకు అండ, కార్యకర్తే అధినేత అంశాల్లో కొత్త విధానాలకు రూపకల్పన చేశారు. పార్టీ మూల సిద్ధాంతం స్ఫూర్తితో.. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త విధానాలపై మంత్రి లోకేష్ కసరత్తు చేశారు. ఫ్రెష్ లుక్.. యంగ్ బ్లడ్ థీమ్‌తో కడప మహానాడు ఉండబోతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మహానాడును తొలిసారిగా కడపలో చేపట్టాలన్న నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటి వరకు రాయలసీమలో తిరుపతి మినహా మరే ప్రాంతంలోనూ మహానాడు జరగలేదు.



## మళ్లీ భయపెడుతున్న కరోనా..!

- దగ్గు, జలుబు ఉంటే టెస్ట్ చేయించుకోవాలా..?
- కరోనా జేఎన్.1 వేరియంట్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలు
- కరోనావైరస్ యొక్క ఇంక్యుబేషన్ పీరియడ్ 4-10 రోజులు
- గతంలో వచ్చిన కరోనా వేరియంట్ల తరహాలోనే ఈ వేరియంట్‌తో ఇన్ఫెక్షన్ కూడా లక్షణాలు

## కల్పిత ఆధారాలతో అక్రమ కేసులు..
# కక్ష కట్టి అరెస్టులు



- "కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఏ4గా నమోదు చేశారు
- గట్టిగా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడని కాకాణిపై కేసులు పెట్టి అరెస్టు చేశారు
- ప్రజల కోసం పని చేయాలన్న ఆలోచనే ప్రభుత్వ పెద్దలకు లేదు
- ప్రభుత్వ నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారు
- వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్తేగానీ చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయలేదు.

**తాడేపల్లి**

కల్పిత ఆధారాలతో తమ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి మేరుగ నాగార్జున మండిపడ్డారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, నందిగం సురేష్.. ఇప్పుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని జైలులో వేశారు. అధికారులను కూడా జైల్లో వేస్తున్నారు. స్కిల్ కేసులో చంద్రబాబును అరెస్టు చేశారనే కారణంగా ఇప్పుడు కక్ష కట్టి అరెస్టులు చేస్తున్నారని మేరుగ నాగార్జున దుయ్యబట్టారు. "కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఏ4 గా నమోదు చేశారు. గట్టిగా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడని కాకాణిపై కేసులు పెట్టి అరెస్టు చేశారు. పల్నాడులో జంట హత్యలు చేసింది టీడీపీ వారేనని స్వయంగా ఎస్పీనే ప్రకటించారు. అయినప్పటికీ తిరిగి పిన్నెల్లి - మిగతా3లో



## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ..!

- జ్యోతిని గతంలో ఐదు రోజుల రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.
- తాజాగా గడువు ముగిసిన నేపథ్యంలో కోర్టులో హాజరుపరిచారు
- ఇదిలా ఉండగా.. జ్యోతి మొబైల్ కాల్ వివరాలు తొలగించినట్లుగా పోలీసులకు నివేదిక

## వన్ నేషన్-వన్ ఎలక్షన్
# ఆచరణ సాధ్యమే

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భారత్‌కున్న సామర్థ్యం రీత్యా ఇది ఆచరణ సాధ్యమే
- "మనసు ఉంటే మార్గం ఉంటుంది.
- ముందు ప్రారంభిస్తే.. మార్గంలో వచ్చే అడ్డంకులు అధిగమించొచ్చు
- సమస్యలు లేవని చెప్పను.. కానీ వాటిని అధిగమించగలం.



**చెన్నై**

'వన్ నేషన్-వన్ ఎలక్షన్' దేశానికి అవసరమైన మార్పు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భారత్‌కున్న సామర్థ్యం రీత్యా ఇది ఆచరణ సాధ్యమేనని చెప్పారు. చెన్నైలో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. "మనసు ఉంటే మార్గం ఉంటుంది. ముందు ప్రారంభిస్తే.. మార్గంలో వచ్చే అడ్డంకులు అధిగమించొచ్చు. సమస్యలు లేవని చెప్పను.. కానీ వాటిని అధిగమించగలం. ఈవీఎంలపై ఆరోపణలు అర్థ రహితం. 2019లో అవే ఈవీఎంలతో వైకాపా గెలిచింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా కూటమి గెలవబోతోంది. మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడు. ఆయన నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్‌ను ముంచెత్తిన వరద నీరు

ముంబై: ముంబై మునిగింది. దేశ ఆర్థిక రాజధాని వర్షాలతో అతలాకుతలమైంది. నైరుతి రుతు పవనాల ప్రభావంతో రాత్రి నుంచి ముంబైలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ముంబై మహానగరానికి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. కుండపోతవానకు నగరం నరకంలా మారింది. రవాణా స్తంభించి పోయింది. రోడ్లు చెరువుల్లా మారడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన కూడళ్లలో భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాక్‌లపైకి వాన నీరు చేరడంతో రైల్వే సర్వీసుల్లో అంతరాయం ఏర్పడింది. మే 10న ప్రారంభమైన వర్లీ మెట్రో స్టేషన్‌కు వరదనీరు పోటెత్తింది. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రైన్ వచ్చే వరకు, వచ్చిన తర్వాత ట్రైన్ లోపలికి వెళ్లేందుకు వినియోగించే స్టేషన్ గేట్ల వరకు మాత్రమే కాకుండా ప్లాట్‌ఫామ్‌లను నీరు ముంచెత్తింది. వెలుగులోకి వచ్చిన ఆ వీడియోల్లో ప్లాట్ ఫామ్ పూర్తిగా బురద నీటితో నిండిపోయి ఉండటాన్ని చొడొచ్చు. అంతేకాదు, మెట్రో లోపల తీసిన మరో వీడియోలో పైకప్పులో లీకేజీ కారణంగా ప్లాట్‌ఫారమ్‌పై నుండి నీరు ప్రవహించింది. భారీ ఎత్తున నీరు నిలిచిపోవడంతో మెట్రోసర్వీసులకు ఆటంకం ఏర్పడింది. అయితే, అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్‌లో వరదకు కారణం డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడమే కారణమని తెలుస్తోంది.



ముంబై మూడు లైన్ల అండర్‌గ్రౌండ్ మెట్రోస్టేష న్‌ను బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ నుండి వర్లిలోని ఆచార్య అత్రే చౌక్ వరకు సేవల్ని అందిస్తోంది. ఈ మెట్రో సేవలు ఈ నెల ప్రారంభంలో మే 10న అందుబాటులోకి వచ్చాయి. ఇటీవలే ప్రారంభమైన మెట్రోస్టేషన్‌ను వరద నీరు ముంచెత్తడంతో మౌలిక సదుపాయాల గురించి ప్రశ్నలు తలెత్తాయి.

# ప్రపంచానికి భారత్ పవర్ చూపించాం

దేశంలో దీపావళి, గణపతి సహా పండగ ఏదైనా సరే భారతదేశంలో తయారైన ఉత్పత్తులను ఉపయోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుజరాత్ దాహోద్‌లో లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ప్రజలు ఆదాయం సంపాదించి ముందుకు సాగాలంటే, ప్రతి భారతీయుడూ ఇక్కడి వస్తువులే వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయాలన్నారు. మన దేశంలో తయారైన ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్న వేళ, మనం దేశీయ ఉత్పత్తులను ఎందుకు ఉపయోగించకూడదని ప్రశ్నించారు. రైల్వేలతో సహా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలకు చెందిన పలు ప్రాజెక్టులను మోదీ ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

**మోదీని ఎదుర్కొవడం**

ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక చర్య కాదని, ఇది మన భారతీయ విలువలు, భావాల వ్యక్తీకరణ అని మోదీ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉగ్రవాదాన్ని ఆశ్రయిస్తున్న వారు మోదీని ఎదుర్కొవడం ఎంత కష్టమో కలలో కూడా ఊహించలేరని మోదీ చెప్పారు. భారతదేశ



చరిత్రలో తొలిసారిగా గిరిజన గ్రామాల అభివృద్ధికి సాధికారత కల్పించడానికి అనేక కొత్త పథకాలను ప్రారంభించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తు చేశారు. గిరిజన నేత బిర్సా ముండా గౌరవార్థం గిరిజన గ్రామ ఉదయ్ అభియాన్'ను ప్రారంభించినట్లు తెలిపారు.

**రైల్వే రంగానికి కొత్త శక్తి**


దాహోద్ లో ప్రారంభించిన ప్లాంట్‌లో 9,000 హార్స్‌పవర్ విద్యుత్ లోకోమోటివ్స్ తయారు చేయబడతాయి. ఇవి 4,500 టన్నుల బరువును 120 కిలోమీటర్ల వేగంతో తీసుకెళ్లగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ ప్లాంట్‌లో తయారు చేయబడిన లోకోమోటివ్స్ భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైనవి కానున్నాయి. అలాగే, ఈ లోకోమోటివ్స్‌ను విదేశాలకు ఎగుమతి చేసే లక్ష్యంతో తయారు చేయనున్నారు. తద్వారా ఇది "మేక్ ఫర్ వరల్డ్" కార్యక్రమానికి తోడ్పాటునివ్వనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సహా తదితరులు పాల్గొన్నారు.

**10 వేల ఉద్యోగాలు..**

ఈ లోకోమోటివ్స్ రెజెనరేటివ్ బ్రేకింగ్ టెక్నాలజీతో రూపొందించబడ్డాయి. ఇవి శక్తి వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయి. అలాగే, డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్ (కవచ్) వంటి ఆధునిక సాంకేతికతలు ఈ లోకోమోటివ్స్‌లో అమర్చబడ్డాయి. ఇవి రైల్వే భద్రతను మరింత పెంచుతాయి. ఈ ప్లాంట్ ప్రారంభంతో దాహోద్ ప్రాంతంలో దాదాపు 10,000 కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి. అందులో 3,500 ప్రత్యక్ష, 7,000 పరోక్ష ఉద్యోగాలు ఉంటాయి. ఈ ప్లాంట్ స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది.

# ఊపిరి పీల్చుకున్న నాసా : ఎవరీ యువరాజ్ గుప్తా

మట్టిలో పుట్టిన మాణిక్యాలకు మన దేశంలో కొదువ లేదు. చిన్న వయసులోనే అత్యద్భుతమైన నైపుణ్యంతో అబ్బుర పరచడమే కాదు, అరుదైన ఘనతను సొంతం చేసుకుంటారు. అలాంటి రత్నం లాంటి వ్యక్తి గురించి తెలుసుకుందామా. మహా మహా నిపుణులే కనిపెట్టలేని బగ్‌ను గుర్తించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒకప్పుడు తన పొరుగువారి %ఔఱ-ఖీఱ% ని హ్యాక్ చేసి దానితో ఆడుకునే ఆ పిల్లవాడు, నేడు %చీూూూ% వంటి ప్రపంచంలోని అతిపెద్ద అంతరిక్ష సంస్థ వెబ్‌సైట్‌ను సైబర్ దాడుల నుండి రక్షించాడు కాన్పూర్‌కు చెందిన యువరాజ్ గుప్తా తన సామర్థ్యాలతో ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచాడు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌కు చెందిన 11వ తరగతి విద్యార్థి యువరాజ్ గుప్తానేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) వెబ్‌సైట్‌లో తీవ్రమైన భద్రతా లోపాన్ని కనుగొన్నాడు. ఈ బగ్ ద్వారా, ఎవరైనా అధికారిక ఇమెయిల్ నుండి నకిలీ సందేశాలను పంపవచ్చు. ఎంతోమంది సైబర్ నిపుణులు ఈ లోపాన్ని పట్టుకోలేకపోయారు, కానీ యువరాజ్ దాన్ని గుర్తించడం విశేషంగా నిలిచింది. బగ్ బౌంటీ కార్యక్రమంలో దాదాపు రెండు వారాల పాటుప్రయత్నించిన , ఇక ఆశ వదిలేసుకుంటున్న సమయంలో ఒక రాత్రి అతను సబ్ డొమైన్‌లో లోపాన్ని కనుగొన్నాడు. దీనిపై సమగ్ర నివేదికను తయారు చేసి వీడియోతో పాటు నాసాకు పంపించాడు. ఇది మాత్రమే కాదు, అతను నకిలీ ఈమెయిల్స్, రహస్య సమాచారాన్ని చేరవేసే బగ్‌ల గురించి తెలియజేశాడు. యువరాజ్ గుప్తా సాధించిన ఈ ఘనతకు నాసా గుర్తించింది. యువరాజ్‌ను ప్రశంసా పత్రం , 'హాల్



ఆఫ్ ఫేమ్'లో స్థానం కల్పించి సత్కరించింది. కాన్పూర్‌లోని సరస్వతి విద్యా మందిర్ ఇంటర్ కాలేజీ (దామోదర్ నగర్)లో చదువుతున్నాడు . 10వ తరగతిలో 79.4 శాతం మార్కులు సాధించాడు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ, అతను యూట్యూబ్, ఆన్‌లైన్ కోర్సులు, పుస్తకాల ద్వారా ఎథికల్ హ్యాకింగ్‌పై పట్టు సాధించాడు. 6వ తరగతిలో ఉన్నప్పటినుంచీ సైబర్ సెక్యూరిటీపై ఆసక్తి పెంచుకున్నాడు. పట్టువదలకుండా ఎథికల్ హ్యాకింగ్‌లో నైపుణ్యాన్ని సాధించాడు. తాజాగా తన నైపుణ్యంతో నాసాను ఇంప్రెస్ చేయడం విశేషం. యువరాజ్ గుప్తా తండ్రి జై నారాయణ్ గుప్తా ఒక ప్రైవేట్ కంపెనీ ఉద్యోగి. తల్లి కల్పనా గుప్తా గృహిణి. యువరాజ్ కు ల్యాప్ టాప్ ఇవ్వడానికి, అతని సోదరి స్కాలర్‌షిప్ , అతని తండ్రి పొదుపు మొత్తాన్ని కలిపి మొత్తం సిస్టంను సమకూర్చుకున్నాడట. దేశానికి డిజిటల్ భద్రతను అందించాలనే సంకల్పంతో ఉన్నామంటోంది యువరాజ్ కుటుంబం.

# యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ..!

పాకిస్తాన్ కోసం గూఢచర్యానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై అరెస్టయిన యూట్యూబర్ జ్యోతిని పోలీసులు హిసార్ కోర్టుకు తరలించారు. సివిల్ జడ్జి సునీల్ కుమార్ కోర్టులో జ్యోతి మల్హోత్రాను హాజరుపరుచగా.. న్యాయమూర్తి ఆమెకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఆమెను హిసార్ సెంట్రల్ జైలు నంబర్-2లో ఉంచనున్నారు. ఇది మహిళల జైలు. విచారణ సమయంలో కోర్టు లోపల గేట్లు మూసివేశారు. భారీ పోలీసు బలగాలను మోహరించారు. జ్యోతిని గతంలో ఐదు రోజుల రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. తాజాగా గడువు ముగిసిన నేపథ్యంలో కోర్టులో హాజరుపరిచారు. ఇదిలా ఉండగా.. జ్యోతి మొబైల్ కాల్ వివరాలు తొలగించినట్లుగా పోలీసులకు నివేదిక అందింది. అయితే, ల్యాప్‌టాప్ నుంచి తొలగించిన డేటా కోసం ఫోరెన్సిక్‌కు పంపగా.. నివేదిక ఇంకా అందలేదని అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా.. పాక్ కోసం గూఢచర్యం చేసిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. పాకిస్తాన్ పర్యటనలో అక్కడి అధికారులు రాచమర్యాదులు చేసినట్లు తెలుస్తున్నది. లాహెూర్‌లోని అనార్కలీ బజార్‌ని సందర్శించిన సమయంలో




యూట్యూబర్‌కు ఏకంగా ఆరుగురు గన్‌మెన్లు ఏకే 47తో భద్రత కల్పించినట్లుగా తేలింది. స్కాట్లాండ్‌కు చెందిన ఓ యూట్యూబర్ వీడియోతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జ్యోతికి కల్పించిన సెక్యూరిటీని చూసి స్కాట్లాండ్ యూట్యూబర్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. 'కాలమ్ అబ్రాడ్' అనే యూట్యూబర్ స్కాటిష్ పౌరుడు కాలమ్ మిల్ గత మార్చి నెలలో పాక్‌లో పర్యటించారు. లాహెూర్‌లోని ప్రసిద్ధ అనార్కలీ బజార్‌లో తిరుగుతుండగా.. అక్కడ కొందరు తుపాకులతో కనిపించారు. వారి చొక్కాలపై 'నో ఫియర్' అని రాసి ఉంది. వారితో జ్యోతి మల్హోత్రా వీడియో రికార్డ్ చేస్తూ కనిపించింది. కాలమ్ మిల్ తనను తాను పరిచయం చేసుకుని, పాకిస్తాన్‌కు రావడం ఇది ఐదోసారని చెప్పింది. జ్యోతి తాను భారతీయురాలినని పరిచయం చేసుకోగా.. పాక్ ఆతిథ్యంపై ప్రశ్నించా.. 'చాలా బాగుంది' అంటూ జ్యోతి బదులిచ్చింది. జ్యోతి మల్హోత్రా ముందుకు వెళ్తున్న సమయంలో ఆ సాయుధ వ్యక్తులు ఆమెతోనే ఉన్నారని కాలమ్ మిల్ గుర్తించి.. ఆమెకు తుపాకులతో అంత భద్రత కల్పించాల్సిన అవసరం ఏంటీ? అంటూ వీడియోలో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాలమ్ మిల్ ఎలాంటి భద్రత లేకుండా ఒక్కరే తిరగ్గా.. జ్యోతి మల్హోత్రాకు ఇంత భారీ భద్రత ఎందుకన్నది చర్చనీయాంశంగా మారింది. అయితే, సాయుధులు యూనిఫాంలో లేనప్పటికీ మఫ్తీలో ఉన్న భద్రతా సిబ్బంది అయి ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ వీడియోతో జ్యోతికి పాకిస్తాన్‌లో ఎలాంటి పరిచయాలు ఉన్నాయో తెలుస్తున్నది. పాక్‌లో ఉన్నతస్థాయి పార్టీలకు హాజరై, అక్కడి భద్రత, నిఘా అధికారులను కలిసినట్లు అనుమానిస్తున్నారు. భారత్‌కు తిరిగివచ్చాక సైతం వారికి టచ్‌లో ఉన్నట్లు పోలీసుల విచారణలో ఆమె చెప్పినట్లు తెలుస్తున్నది.

## జడ్జి నోట్ల కట్టల వ్యవహారం..
## ఆ లేఖలో వివరాలను బహిర్గతం చేయలేం



**న్యూఢిల్లీ:** ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ 'నోట్ల కట్టల' వ్యవహారంలో ఇవాళ కీలక మలుపు చోటు చేసుకుంది. కోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ రూపొందించిన నివేదికను బహిర్గతం చేయడం కుదరదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ వర్మ ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న టైంలో ఆయన అధికారిక బంగ్లాలో అగ్నిప్రమాదం చోటు చేసుకోగా.. మంటలర్పిన ఫైర్, పోలీస్ పోలీస్ సిబ్బందికి కాలిన నోట్ల కట్టలు కనిపించడం, ఆ వ్యవహారం బయటకు పొక్కడం సంచలనంగా మారింది. ఈ వ్యవహారంపై కోర్టు నియమించిన కమిటీ విచారణ జరిపి నివేదికను అందజేసింది కూడా. అయితే.. అందులో విషయాలను బహిర్గతం చేయాలంటూ ఆర్టీఐ వ్యవస్థ ద్వారా న్యాయస్థాన సమాచార అధికారికి దరఖాస్తు అందింది. అయితే సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఈ దరఖాస్తును తిరస్కరిస్తూ.. ఆర్టీఐ యాక్ట్‌లోని సెక్షన్ 8(1)(%వ%) కింద సమాచారం అందించలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో 2019 సంచలన తీర్పును న్యాయస్థానం ప్రస్తావించింది. సుభాష్ చంద్ర అగర్వాల్ కేసులో.. రాజ్యాంగ పరిధిలో గోప్యత హక్కు, సమాచార హక్కు ఈ రెండింటి సమతుల్యత అవసరమని కోర్టు వ్యాఖ్యానించింది. మార్చి 14వ తేదీన జడ్జి ఊళ్లో లేని టైంలో బంగ్లాలో ఫైర్ యాక్సిడెంట్ చోటు చేసుకుని కాలిన నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ వ్యవహారంలో ఆరోపణలు రావడంతో ఆయన్ని అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. అయితే అలహాబాద్ బార్ అసోషియేషన్ నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో.. బదిలీ చేసినప్పటికీ విధులేవీ ఆయనకు అప్పగించలేదు. అంతేకాదు.. మునుపెన్నడూ లేని రీతిలో ఆ ఇంట్లో బయటపడ్డ నోట్ల కట్టల ఫొటోలు, వీడియోలను సుప్రీం కోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి ఆసక్తికర చర్చకు దారి తీసింది. అటుపై మార్చి 22వ తేదీన జడ్జి వర్మ నోట్ల కట్టల వ్యవహారంపై అంతర్గత విచారణకు ముగ్గురు జడ్జిలతో కూడిన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మే 3వ తేదీన తుది నివేదిక రూపొందించగా.. ఆ మరుసటి రోజు ఆనాడు సీజేఐగా ఉన్న సంజీవ్ ఖన్నాకు నివేదిక అందజేసింది. దానిని సీజేఐ ఓ లేఖ ద్వారా రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి తెలియజేశారు. మరోవైపు తనపై వస్తున్నవి కేవలం ఆరోపణలేనని జస్టిస్ వర్మ మొదటి నుంచి చెబుతూ వస్తున్నారు.

## మళ్లీ భయపెడుతున్న కరోనా!



గత నెలన్నరగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నది. ఇప్పటి వరకు నిర్వహించిన అధ్యయనాల్లో ఒమిక్రాన్ ఇతర వేరియంట్స్ కన్నా ఇన్ఫెక్షన్ రేటు ఎక్కువగా ఉన్నప్పటికీ.. తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉన్నట్లు నిపుణులు గుర్తించారు. అమెరికా, సింగపూర్ వంటి దేశాల్లో ఈ వేరియంట్ కారణంగా కేసులు వేగంగా పెరుగుతున్నట్లు తేలింది. ఆయా దేశాల్లో ఆసుపత్రుల్లో చేరిన రోగుల సంఖ్య పెరిగింది. ఈ వేరియంట్ కారనంగా జనవరిలో చైనాలో మరోసారి ఇన్ఫెక్షన్ పెరుగుదల ఉండవచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా జేఎన్.1 వేరియంట్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సమస్యలను పెంచుతుంది. అయితే, భారత్‌లో పరిస్థితిని పరిశీలిస్తే.. గత రెండు, మూడురోజులుగా ఇన్ఫెక్షన్ కేసుల్లో తగ్గుదల ఉన్నట్లు తెలిసింది. 20 రోజుల కిందట రోజుకు 500-600 మందికి వైరస్ సోకగా.. ప్రస్తుతం రోజుకు సగటున 300 తగ్గింది. కొత్త వేరియంట్ కారణంగా గత నెల రోజుల నుంచి దేశంలో కొవిడ్ పరీక్షలు పెరిగాయి. అయితే, అందరూ కొవిడ్ పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుత సమయంలో దగ్గు, జలుబు కారణంగా కేసులు పెరుగుతున్నాయని.. ఈ క్రమంలో ప్రతీది కొవిడ్ అనుకోవాల్సిన అవసరం లేదని తెలుపుతున్నారు. ప్రస్తుతం పలు రాష్ట్రాలు కొవిడ్ పరీక్షలకు సంబంధించి మార్గదర్శకాలను జారీ చేశాయి. వైరస్‌తో సోకిన తర్వాత లక్షణాలు అభివృద్ధి చెందేందుకు ఇంక్యుబేషన్ పీరియడ్ ఉంటుందని.. ప్రతి ఇన్ఫెక్షన్‌కు ఇంక్యుబేషన్ పీరియడ్ భిన్నంగా ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కోవిడ్ రోగులకు చికిత్స చేసే ఇంటెన్సివ్ కేర్ డాక్టర్ వినీత్ శ్రీవాస్తవ మాట్లాడుతూ.. కరోనావైరస్ యొక్క ఇంక్యుబేషన్ పీరియడ్ 4-10 రోజులు ఉంటుందని చెప్పారు. గతంలో వచ్చిన కరోనా వేరియంట్ల తరహాలోనే ఈ వేరియంట్‌తో ఇన్ఫెక్షన్ కూడా లక్షణాలను చూపించడానికి చాలా సమయం పడుతుందన్నారు. సాధారణంగా ఇన్ఫెక్షన్ లక్షణాలు 6-8 రోజుల్లో మరింత స్పష్టంగా కనిపించడం జరుగుతుందన్నారు. కరోనా లక్షణాలు కూడా కనిపిస్తే.. ఇంక్యుబేషన్ పీరియడ్ వరకు వేచి ఉంటే.. పరీక్షల ఫలితాలు మెరుగ్గా ఉంటాయన్నారు.

## జూన్ 2న జేఈఈ ఫలితాలు

**కాన్పూర్ :** దేశ వ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన రెస్పాన్స్ షీట్‌లతోపాటు ప్రాథమిక ఆన్సర్ కీని తాజాగా ఐఐటీ కాన్పూర్ విడుదల చేసింది. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని వీటిని డైన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 18న రెండు షిఫ్టుల్లో జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష దేశ వ్యాప్తంగా నిర్వహించింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి షిఫ్టు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండో షిఫ్టులో ఈ పరీక్షలను ఐఐటీ కాన్పూర్ నిర్వహించింది.తాజాగా విడుదలైన ఆన్సర్ కీపై అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత తుది ఆన్సర్ కీని రూపొందిస్తారు. అనంతరం జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు తుది కీతోపాటు ఫలితాలు విడుదల చేయనున్నారు. అనతంరం జూన్ 3 సాయంత్రం 5 గంటలు జోసా కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తీర్ణులైన వారికి బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టు (ఏఏటీ 2025) పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్ష జూన్ 5వ తేదీన నిర్వహించనున్నట్లు ఇప్పటికే ఐఐటీ కాన్పూర్ స్పష్టం చేసింది.

# ‘రాజకీయ కక్షతో వైసీపీ నాయకులపై అక్రమ కేసులు’

**తాడేపల్లి:** ఏపీలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, రాజకీయ కక్ష సాధింపులకే పోలీస్ వ్యవస్థ పరిమితమైందని వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ అధ్యక్షుడు ఎం మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు కేసుల్లో భాగంగానే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్ట్ చేయాలనే లక్ష్యంతోనే మైనింగ్ అధికారి బాలాజీనాయక్‌తో తప్పుడు ఫిర్యాదు చేయించి, కేసు పెట్టించారని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ యంత్రాంగంతో తమ రాజకీయ ప్రయోజనాల కోసం చట్టవిరుద్ధమైన అన్ని పనులు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే.. నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీద అక్రమ మైనింగ్ అంటూ ఓ తప్పుడు కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. దీని వెనుక కారణం ఏంటని చూస్తే పొదలకూరు దగ్గర క్వార్ట్జ్ మైనింగ్‌కి రుస్తుం మైకా అనే కంపెనీ లీజు హెూల్డర్లు. వారికి 2009 నుంచి 2023 ఏప్రిల్ 1 వరకు లీజు గడువు ఉంది. 2023లో కేంద్ర ప్రభుత్వ పాలసీ మారిన తర్వాత తిరిగి ఎవరికీ లీజుకివ్వలేదు. అయితే అక్రమ మైనింగ్ జరుగుతోందంటూ గతంలో టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధర్నాలు చేసి ఫిర్యాదులు చేస్తే, అప్పట్లోనే మైనింగ్ అధికారులు విచారణ చేసి ఎటువంటి అక్రమ మైనింగ్ జరగలేదని నివేదిక కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు అదే అంశంపై కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తాజాగా ఫిర్యాదు చేయించి కేసు పెట్టడం రాజకీయ కక్షసాధింపు కాదా?

### కుట్రపూరితంగానే అక్రమ మైనింగ్ కేసు

కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగా వైయస్సార్సీపీ నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేయడం మొదలైంది. అందులో భాగంగానే ఫిబ్రవరి 14, 2025లో మైనింగ్ అధికారి బాలాజీ నాయక్ అనే వ్యక్తితో అక్రమ మైనింగ్ చేశారంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. ఈ కేసులో ముద్దాయిలుగా ముగ్గుర్ని చేరిస్తే వారందరికీ హైకోర్టు యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు అయ్యింది. ఇందులో కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరు ఎక్కడా లేదు. ఎఫ్ఐఆర్‌లో అదర్స్ ప్లేస్‌లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరును చేర్చారు. కొంతమందిని అరెస్ట్ చేసి వాంగ్మూలం తీసుకున్నారు. మైనింగ్ చేసుకోండి, మీ వెనుక నేనున్నాను అని కాకాణి అభయం ఇచ్చినట్టుగా ఏ6 అరవిందకుమార్‌రెడ్డి అనే వ్యక్తిని బెదిరించి, కొట్టి ఆయనతో




బలవంతంగా వాంగ్మూలం తీసుకున్నారు. ఆ తర్వాత జూలై 2025న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో ఫిర్యాదు చేయించారు. కాకాణికి ఎట్టిపరిస్థితుల్లోనూ బెయిల్ రాకూడదనే ఉద్దేశంతో సెక్షన్లు మార్చి నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ తప్పుడు కేసులోనే ఇప్పుడు ఆయనను అరెస్ట్ చేశారు. లిక్కర్ కేసులోనూ జరిగింది ఇదే. మొదట ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టయిన తర్వాత పీసీఐ యాక్ట్ పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక విధంగా వైయస్సార్సీపీ నాయకుల మీద అక్రమ కేసులు పెడుతున్నారు.

### నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద అక్రమ కేసులు పెట్టారు: మనోహర్ రెడ్డి

మూడు రోజుల క్రితం పల్నాడు జిల్లాలో ఇద్దరు టీడీపీ నాయకులు బైకుపై వెళ్తుండగా కారుతో ఢీకొట్టి చంపారు. టీడీపీలోని రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరు కారణంగానే ఈ దాడి జరిగిందని, దాడి చేసిన వారు కూడా టీడీపీ వారేనని ఎస్పీ ప్రెస్‌మీట్ పెట్టి మరీ చెప్పారు. ఇదే విషయాన్ని ఈనాడు, ఆంధ్రజ్యోతి సహా అన్ని పత్రికల్లోనూ వచ్చింది. కానీ ఈ కేసుతో ఏమాత్రం సంబంధం లేకపోయినా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మీద అక్రమ కేసులు నమోదు చేశారు. పిన్నెల్లి సోదరుల హస్తం ఉందని టీడీపీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆరోపిస్తే దాన్ని ఆధారంగా చేసుకుని వారిపై తప్పుడు కేసు నమోదు చేశారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న కారుపై కూడా జేబీఆర్ (జూలకంటి బ్రహ్మారెడ్డి) పేరు కూడా ఉంది. హత్యను కళ్లారా చూసిన మృతుడి బంధువు తోట ఆంజనేయులు సైతం టీడీపీ వారే చంపారని పోలీసులతో చెప్పారు. దీనికి సంబంధించి వారు మాట్లాడిన వీడియోలను కూడా ఈ మీడియా సమావేశంలో ప్రదర్శిస్తున్నాం. ఇది అక్రమ కేసేనని రాష్ట్రంలో ఎవర్ని అడిగినా చెబుతారు.

### కల్తీ లిక్కర్ మరణాలను మద్యం కేసుకి లింక్ చేస్తున్నారు

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా మరణాలతో కొందరు చనిపోయారని టీడీపీ నాయకులు అసెంబ్లీలో ఆరోపిస్తే ఇదంతా అవాస్తవమని దానిపై నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమాధానం ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆ అంశాన్ని తీసుకొచ్చి కొత్తగా కేసులు నమోదు చేస్తున్నారు. కల్తీ మద్యం తాగి చనిపోయారని కుటుంబసభ్యులే స్టేట్‌మెంట్ ఇచ్చినా, ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం వల్లే ఆ మరణాలు సంభవించినట్టు చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తం 25 మంది చనిపోయినట్టు కొత్త కథలు రచించి భూతద్దంలో చూపించే ప్రయత్నం జరుగుతోంది. లిక్కర్ స్కాం పేరుతో ప్రజల్లో విషం నింపడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై నాటి సీఎం జగన్ మాట్లాడుతూ సహజ మరణాలను కూడా కల్తీ లిక్కర్ మరణాలుగా మార్చి ప్రచారం చేస్తున్నారని ఆధారాలతో సహా వివరణ ఇచ్చారు.

### లిక్కర్ లో విషపూరిత అవశేషాలనున్నట్టు తప్పుడు ప్రచారం

ఏపీలోని మద్యం శాంపిళ్లను పరీక్షించిన ఎస్‌జీఎస్ లేబొరేటరీ అందులో విషపూరిత అవశేషాలున్నట్టుగా తేల్చిందని టీడీపీ నాయకులు విష ప్రచారం చేశారు. దీనిపై స్పందించిన నాటి వైయస్సార్సీపీ ప్రభుత్వం వాస్తవాలు చెప్పాలని బేవరేజెస్ కార్పొరేషన్ తరపున నేరుగా లేబొరేటరీకి లేఖ రాసింది. దీనిపై ఎస్‌జీయస్ లేబొరేటరీ స్పందించి తాము అలాంటి నివేదికే ఇవ్వలేదని లిఖితపూర్వకంగా చెప్పినా ఇంకా అసత్యాలనే టీడీపీ ప్రచారం చేస్తోంది. తెలుగుదేశం పార్టీ అబద్ధాల ఫ్యాక్టరీగా మారిపోయింది. పోలీసులను అడ్డం పెట్టుకుని తమకు గిట్టని వారి మీద అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారు.

### నడిరోడ్డుపై పోలీసుల అరాచకం

రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే యథేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ఈరోజు తెనాలి పట్టణంలో టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నడి రోడ్డు మీదనే దళిత యువకులను పోలీసులు దారుణంగా కొట్టి భయభ్రాంతులకు గురిచేశారు. దీనిపై మానవహక్కుల కమిషన్‌కి ఫిర్యాదు చేస్తాం. కూటమి నాయకులు ఏది చెబితే అది చేయడానికి పోలీసులు వెనుకాడటం లేదు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే ప్రజాస్వామ్య వాదులు మేథావులు ఏకమై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.

# టీ03 డీ03 తో విజయసాయిరెడ్డి... వైరల్‌గా మారిన వీడియో

**విజయవాడ :** రాష్ట్రంలో లిక్కర్ స్కామ్ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు జరుగుతోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని అధికారులు ప్రశ్నించారు. వారిలో విజయసాయి రెడ్డి కూడా ఉన్నారు. అయితే.. ఆయన విచారణకు హాజరయ్యే ముందు టీడీపీ కీలక నేతతో భేటీ అయ్యారనే వార్త ఇప్పుడు సంచలనంగా మారింది. లిక్కర్ స్కామ్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందం దూకుడుగా వెళ్తోంది. ఇప్పటికే గత ప్రభుత్వంలో కీలక వ్యవహరించిన నాయకులు, అధికారులను ప్రశ్నించింది. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సహా మరికొందరిని అరెస్టు చేసింది. అంతకుముందు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. తాజాగా విజయసాయికి సంబంధించి సంచలన విషయం టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది. లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు హాజరు కాబోయే ముందు రోజు సాయంత్రం.. విజయసాయి రెడ్డి తెలుగుదేశం పార్టీ కీలక నేత టీడీ జనార్ధన్‌ను కలిసినట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. టీడీ జనార్ధన్, విజయసాయి రెడ్డి ఒకరి వెంట ఒకరు.. ఒక ఇంట్లోకి వెళ్లడం, ఆ తర్వాత ఎవరికి వారుగా బయటకు వచ్చి వేర్వేరు కార్లలో వెళ్లడానికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డికి టీడీపీనేతలతో సంబంధం ఉన్న వీడియోను వైసీపీ నేతలు బయటపెట్టారు. ఇటీవల వైఎస్ జగన్ కూడా విజయసాయిరెడ్డి చంద్రబాబుతో విజయసాయిరెడ్డి లాలూచీ పడ్డారని ఆరోపించిన నేపథ్యలో ఈ వీడియో ప్రాధాన్యత సంతరించకుంది. విజయసాయిరెడ్డికి టీడీపీ నేతలు టచ్ లో ఉన్నారని తెలియజేసేందుకు ఈ వీడియోను వైసీపీ నేతలు విడుదల చేసినట్లు కనపడుతుంది. తెలుగుదేశం పార్టీతో కుమ్మక్కై విజయసాయిరెడ్డి తన పదవులకు రాజీనామా చేశారన్న దానికి కూడా ఈ వీడియో ఒక ఉదాహరణ అని వైసీపీ నేతలు చెబుతున్నారు. విజయసాయిరెడ్డిని లోబర్చుకున్న టీడీపీ నేతలు ఆయనను కలసి జగన్ పై కావాలని మద్యం స్కాం కు సంబధించి ఆరోపణలు చేశారని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే ఏడుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన స్పెషల్ ఇన్విస్టిగేషన్ చేసిన పోలీసులు ఈ కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిధున్ రెడ్డితో పాటు అవినాష్ రెడ్డి తో పాటు జగన్ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఇందులో మిధున్ రెడ్డికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. అసలు ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి పేరును బయటపెట్టింది విజయసాయిరెడ్డి. ఆయన ఆ పేరు బయటపెట్టిన తర్వాత మాత్రమే కేసులో మరింత వేగం పెరిగింది. రాజ్ కేసిరెడ్డితో పాటుగా తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓస్డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా సిట్ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. . అయితే విజయసాయిరెడ్డిని కూడా సిట్ అధికారులు విచారణకు పిలిచిన సమయంలో తెలుగుదేశం



పార్టీ కి చెందిన కీలక నేత, చంద్రబాబు నాయుడుకు అత్యంత ఆప్తుడు అయిన తొండెపు దశరధ జనార్ధన్ విజయసాయిరెడ్డితో సమావేశమవ్వడం ఈ వీడియోలో కనిపిస్తుంది. వైర్ పత్రిక కథనం కూడా ఈ విషయాన్ని ప్రచురించింది. దీంతో మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డి టీడీపీ డైరెక్షన్ లోనే పనిచేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమంటూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో పెద్దయెత్తున పోస్టింగ్ లు పెడుతున్నారు. కావాలని జగన్ తో పాటు ఆయన కోటరీగా చెప్పుకునే వారిని ఇబ్బంది పెట్టేందుకు విజయసాయిరెడ్డి టీడీపీ చేతిలో పావుగా మారారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. సిట్ విచారణకు హాజరయ్యే ఒకరోజు ముందు టీడీపీ నేత తొండెపు దశరథ జనార్ధన్ తో విజయసాయిరెడ్డి మాట్లాడటం, తర్వాత ఆయన బయటకు వచ్చి రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు చెప్పడంతో పాటు కోటరీ గురించి కూడా ప్రస్తావించడం వంటి అంశాలను కలగలిపి ఈ అంశాన్ని హైలెట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మార్చి 11 సాయంత్రం 5:49 గంటలకు విజయసాయి రెడ్డి.. తాడేపల్లిలోని పార్క్ విల్లేలో.. విల్లా నెం. 27లోకి వెళ్లినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ విల్లా ప్రముఖ నిర్మాత ఆది శేషగిరిరావుదని సమాచారం. విజయసాయి రెడ్డి లోపలికి వెళ్లిన కొద్ది సేపటికి.. టీడీ జనార్ధన్ అదే విల్లాలోకి వెళ్లారు. సుమారు 45 నిమిషాల పాటు వారిద్దరూ ఆ ఇంట్లోనే భేటీ అయినట్టు ప్రచారం జరుగుతోంది. సాయంత్రం 6:50 గంటలకు విజయసాయి రెడ్డి బయటకు రాగా.. ఆ వెంటనే జనార్ధన్ కూడా విల్లా నుంచి వెళ్లిపోయారు. దీనికి సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ అంటూ వీడియోలు వైరల్ అవుతున్నాయి. లిక్కర్ స్కామ్ కేసు విచారణకు హారజరు కావడానికి కొన్ని గంటలు ముందు ఈ భేటీ జరగడం పలు అనుమానాలకు దారితీస్తోందని.. వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ భేటీ జరిగిన కొన్ని గంటలు తరువాత.. విజయసాయి రెడ్డి సీఐడీ విచారణకు హాజరైనట్టు తెలుస్తోంది. అయితే విజయసాయిరెడ్డి నుంచి జగన్ మీడియా సమావేశంలో విమర్శలు చేసిన తర్వాత ఎటువంటి రెస్పాన్స్ రాలేదు. దీంతో పాటు త్వరలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరి పదవులు పొందుతారన్న ప్రచారం కూడా సోషల్ మీడియాలో జరుగుతుంది. మొత్తం మీద జగన్ చేసిన ఆరోపణలకు అద్దం పడుతూ సాయిరెడ్డితో తొండెపు దశార్ధన్ కలిసిన వీడియో బయటకు రావడం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతుంది. విచారణ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.

## సీఎం చంద్రబాబు ఆదేశాలతో పొగాకు కొనుగోళ్లలో పెరిగిన వేగం

-మొదటిపేజీ తరువాయి

20 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తామని జీపీఐ, ఐటీసీ ప్రకటించింది. 30 మిలియన్ కేజీల వరకు పొగాకు కొనుగోలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రైతుల వద్దనున్న స్టాకు వివరాలను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు సర్వే చేసి నమోదు చేయడానికి ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రభుత్వం రూపొందించింది. పొగాకు అమ్మకాలను సమీక్షించేందుకు కంట్రోల్ రూమ్ నెంబర్‌ను 0863–2358531 ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొనుగోలుపై అన్ని పొగాకు కంపెనీలకు ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నిర్దేశించారు. కొనుగోళ్లపై ప్రతి రెండు రోజులకు ఒకసారి తనకు నివేదించాలని అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలోకి వెళ్లి కొనుగోళ్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. క్వింటాల్‌కు రూ.12 వేల ధర తగ్గకుండా వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయాలని అన్నారు. సీఎం ఆదేశాలు అమలయ్యేలా చూసేందుకు కొనుగోళ్లపై 14 పొగాకు కంపెనీల ప్రతినిధులతో ఇవాళ(సోమవారం) వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించారు.

## కల్పిత ఆధారాలతో అక్రమ కేసులు.. కక్ష కట్టి అరెస్ట్‌లు

-మొదటిపేజీ తరువాయి

సోదరులపై కేసు పెట్టారు. ఎస్పీ మాటలనే అభాసుపాల్జేశారంటే ఎంతటి దారుణమైన వ్యవస్థ ఉందో అర్థం చేసుకోవచ్చు. జంగారెడ్డిగూడెం మృతులను కూడా రాజకీయ కక్షసాధింపునకు వాడుకోవటం సిగ్గుచేటు” అని మేరుగ మండిపడ్డారు. ప్రజల కోసం పని చేయాలన్న ఆలోచనే ప్రభుత్వ పెద్దలకు లేదు. ప్రభుత్వ నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వరి, పొగాకు, మిర్చి, శనగ, పత్తి, మినుము.. ఇలా ఏ పంటకూ గిట్టుబాటు ధరల్లేవు. జగన్ హయాంలో రైతుకు భరోసా ఉండేది. చంద్రబాబు ప్రభుత్వానికి రైతులంటే ఎంత మాత్రం లెక్కలేదు. వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్తేగానీ చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయలేదు. పొగాకు రైతుల పరిస్థితి ఇప్పుడు దయనీయంగా మారింది. వైఎస్ జగన్ హయాంలో రూ.35 వేలు పలికింది. ఇప్పుడు కూలి ఖర్చులు కూడా రావటం లేదు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రైతుల్లో ధైర్యం కల్పించేందుకు 28న పొదిలి వెళ్తున్నారు” అని మేరుగ నాగార్జున పేర్కొన్నారు.

## కోనసీమ జిల్లాలో విషాదం.. గోదావరి నదిలో 8 మంది యువకులు గల్లంతు



**ముమ్మిడివరం:** కోనసీమ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ముమ్మిడివరం మండలం శేరిలంక గోదావరిలో ఎనిమిది మంది యువకులు గల్లంతయ్యారు. కాకినాడ నుంచి కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వచ్చిన 11 మంది యువకులు స్నానం కోసం గోదావరి నదిలో దిగారు. లోతైన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతయ్యారు. అప్రమత్తమైన స్థానికులు ముగ్గురు యువకుల్ని కాపాడారు. గల్లంతైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేష్, రాజేశ్, రోహిత్, మహేష్‌గా గుర్తించారు. మిగిలిన ఎనిమిది మంది కోసం గాలింపు చర్యల్ని ముమ్మరం చేస్తున్నారు.

## పల్నాడులో ప్రతీకారాలు




**గుంటూరు :** పల్నాడు జిల్లా.. సున్నితమైన ప్రాంతం. అందులోనూ మాచర్ల నియోజకవర్గం అత్యంత సున్నితమైనది. ఇక్కడ ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టం. ఫ్యాక్షన్ గొడవలు నిత్యం జరుగుతాయి. తాజాగా ఆధిపత్య పోరు కారణంగా.. ఇద్దరు టీడీపీ నాయకులను దారుణంగా చంపేశారు. పల్నాడు ప్రాంతం మరోసారి ఉలిక్కిపడింది. వెల్దుర్తి మండలంలో ఆధిపత్య పోరు ఇద్దర్ని బలి తీసుకుంది. బోదిలవీడులో జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు అనే అన్నదమ్ములిద్దరిని కారుతో ఢీకొట్టి హతమార్చారు. అత్యంత సమస్యాత్మక గ్రామం గుండ్లపాడుపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతోనే హత్యలు జరిగాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రెండు హత్యలు ముందస్తు వ్యూహంలో భాగంగానే జరిగినట్టు తెలుస్తోంది.గుండ్లపాడు గ్రామానికి చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు.. తెలంగాణలోని నక్కలగూడెంకు ఓ శుభకార్యానికి వెళ్లారు. మొత్తం నాలుగు ద్విచక్ర వాహనాలపై 8 మంది వెళ్లారు. కార్యక్రమం ముగించుకుని అందరూ గుండ్లపాడుకు బయలుదేరారు. అయితే.. మాచర్ల నుంచి గ్రామానికి వెళ్లే క్రమంలో రెండు బైక్‌లు కొంత ముందుగా వెళ్లాయి. ఆ తర్వాత జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు బయలుదేరారు. వీరి వెనకాల జవిశెట్టి వెంకటేశ్వర్లు అల్లుడు, మరొకరు వస్తున్నారు.వీరందరికంటే ముందు గుండ్లపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైక్‌పై వెళుతూ.. వీరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు హంతకులకు తెలియజేశారు. ఈ సమాచారం ఆధారంగా.. తొలుత రెండు ద్విచక్ర వాహనాలు వెళ్లిన తర్వాత.. మూడో బైక్‌పై వస్తున్న అన్నదమ్ములిద్దరిని కారుతో గుద్ది చంపేశారు. కోటేశ్వరరావు కొనఊపిరితో ఉన్నాడని గుర్తించి.. రాయితోమోది చంపేశారు. వెనుకగా వస్తున్న వారిని చూసి హంతకులు పరారయ్యారు. హంతకులకు సమాచారం ఇచ్చిన వ్యక్తి కూడా తన వాహనాన్ని అక్కడే పడేసి పారిపోయినట్లు ప్రచారం జరుగుతోంది.గుండ్లపాడు.. సున్నితమైన గ్రామం. ఇక్కడ గొడవలు జరగకుండా పోలీసులు అనేక చర్యలు చేపట్టారు. స్వయంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పల్లె నిద్ర చేశారు. ప్రశాంత వాతావరణంలో జీవించాలని హితబోధ చేశారు. అయినా ఫలితం లేదు. వర్గపోరు ఆగలేదు. టీడీపీ కార్యకర్త చంద్రయ్య హత్య జరిగిన నాటి నుంచి గ్రామంలో పోలీసుల పికెట్ కొనసాగుతోంది. అయినా గొడవలు జరుగుతూనే ఉన్నాయి.ఈ గ్రామంలో ఏప్రిల్‌లో ఫ్లెక్సీ వివాదం రాజుకుంది. అప్పటినుంచీ శాంతిభద్రతలు అదుపులో లేవనే టాక్ వినిపిస్తోంది. వర్గపోరు నివురుగప్పిన నిప్పులా ఉంది. పోలీసులు ముందే ఈ విషయాన్ని గ్రహిస్తే.. ప్రాణాలు పోయేవి కావని అంటున్నారు. ఈ హత్యలపై స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. టీడీపీలోనే ఉంటూ కొందరు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అందుకే వారిని దూరం పెట్టానని, వీరికి పిన్నెల్లి సోదరులు వత్తాసు పలకడంతో జంట హత్యలు చేసినట్లుగా ఆయన ఆరోపించారు.

## సంపాదకీయం

# కౌలు రైతులపై శీతకన్ను

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతులు (%ఖ్శీతీఎవతీం%) తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. భూమిపై కౌలు హక్కులు లేకపోవటం వలన ప్రభుత్వ పథకాలకు, పంట నష్ట పరిహారాలకు, సంస్థాగత రుణాలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా కౌలు భూమిని పొందటం భూకామందుల ఇష్టాలపై ఆధారపడవలసి వస్తున్నది. భారతదేశం వ్యవసాయిక దేశమని, వ్యవసాయం దేశానికి ఆయువు పట్టని పాలక పార్టీలతోపాటు ప్రతిపక్ష పార్టీలు నిత్యం జపించే మాటలుగా ఉన్నాయి. నేటికీ అత్యధిక ప్రజలకు జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగం పరిస్థితి, వ్యవసాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులు, పేద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం ఎడల పాలక పార్టీలు అనుసరిస్తున్న విధానాలు నేడు దేశంలో, రాష్ట్రంలో చర్చించాల్సిన అంశంగా ఉంది. వ్యవసాయానికి సేద్యపు భూమి పునాదిగా ఉంది. ఆ భూమి సేద్యం చేసే వారి వద్ద ఉందా లేక సేద్యం చేయని వారి వద్ద బందీగా ఉందా అన్నదే కీలక అంశం. ఈ అంశమే వ్యవసాయ రంగం స్వరూపాన్ని తెలియచేస్తుంది. అధికార మార్పిడి జరిగి 77 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత కూడా భూసంబంధాల్లో మౌలిక మార్పులు జరగలేదు. భూసంస్కరణ చట్టాలు పేదలకు భూములు పంచడంలో విఫలమై అలంకార ప్రాయంగానే ఉన్నాయి. సేద్యం చేసి పంటలు పండించే కౌలురైతుల, పేదరైతులకు సాగు భూమి లేదు. సేద్యం చేయని భూకామందుల వద్ద భూమి కేంద్రీకరణ జరిగింది. ఫలితంగా సేద్యం పై మక్కువ ఉన్న పేదలు భూకామందుల వద్ద భూమిని కౌలుకి తీసుకుని కౌలు దారులుగాను మరి కొందరు కూలీలుగా మారి భూకామందుల దోపిడీకి గురవుతున్నారు. అధికార మార్పిడి జరిగిన ప్రారంభంలో గ్రామీణ జనాభాలో 35% కౌలు రైతులే. కౌలుదారుకి సాగుదారుగా గుర్తింపు లేని పరిస్థితుల్లో దేశంలోని అనేక రాష్ట్రాల్లో హక్కుల కోసం,సేద్యపు భూమి కోసం కౌలు రైతులు, గ్రామీణ పేదలు ఆందోళనా పోరాటాలు చేశారు. ఈ పోరాటాలు కొన్ని ప్రాంతాల్లో మిలిటెంట్ రూపం తీసుకున్నాయి. వాటిల్లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అతి ముఖ్యమైనది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కౌలుదారీ సంస్కరణలు, భూసంస్కరణలు చేపట్టక తప్పలేదు. కేంద్ర ప్రభుత్వ కౌలుదారీ సంస్కరణల్లో భాగంగా 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం చేయబడింది. ఈ చట్టానికి ముందు వరుసగా ఆరు సంవత్సరాలు కౌలుదారులుగా ఉన్న వారిని రక్షిత కౌలుదారులుగా గుర్తించి వారికి భూమిపై హక్కులు కల్పించారు. సేద్యపు అవసరాల కోసం భూమిని తనకా పెట్టే హక్కు కూడా చట్టం కల్పించింది. నిబంధనల ప్రకారం కౌలు చెల్లించినంత కాలం కౌలుదారుగా కొనసాగుతాడు. కౌలు దారుకి కల్పించిన హక్కులతోపాటు భూయజమాని సొంత సేద్యం చేసుకునే హక్కు చట్టం కల్పించబడింది. దీన్ని ఉపయోగించుకుని భూకామందులు సొంత సేద్యం పేరుతో భూమి నుంచి కౌలుదారులను తొలగించారు. చివరికి కౌలు విధానం రాత పూర్వకం నుండి నోటి మాటకు మారింది. కౌలు రైతులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయి. ఆచరణలో కౌలుదారీ చట్టం నిరుపయోగంగా మారింది. 1956లో రాష్ట్రాల పునర్వ్యస్థీకరణ చట్టం వచ్చింది. దేశంలోని రాష్ట్రాల సరిహద్దులు మారాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రంగా ఏర్పడింది. 1956 లో ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ చట్టం ఆనాటి ప్రభుత్వం చేసింది. ఇది ఆంధ్రా ప్రాంతానికే పరిమితం. తెలంగాణలో 1950 కౌలుదారీ చట్టమే అమల్లో ఉంది. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో తెచ్చిన కౌలుదారీ చట్టంలో లైసెన్స్ పొందిన కౌలు రైతులకు సంవత్సర ప్రాతిపదికన అర్హత కార్డులు ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది. తెలంగాణలో అప్పటికి ఉన్న 17.4 లక్షల కౌలు రైతుల్లో 6.8 లక్షల మంది అర్హత కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా 2011- 12లో 5.1 లక్షల మందికి మాత్రమే కార్డులు ఇచ్చారు. 2012-13లో 4.1 లక్షల మంది కౌలుదారులకే కార్డులు పరిమితమయ్యాయి. ఈ కార్డులు కూడా బ్యాంకుల నుంచి కౌలు రైతులకు పంట రుణాలు అందించలేక పోయాయి. అందుకు కారణం రైతుల అనుమతి పత్రం లేకపోవటమే. ఈ చట్టం కూడా కౌలు రైతులను మభ్యపెట్టి వారి సమస్యలను పక్కదారి పట్టించేందుకు తెచ్చిందే. 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన కెసిఆర్ అసలు కౌలు రైతులనే గుర్తించలేదు. ఇది ఫ్యూడల్ అహంకారంనుంచి వచ్చిందే. రేవంతరెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కౌలు రైతుల పరిష్కార విధానాలు చేపట్టలేదు. తెలంగాణలో 2021 - 22లో వ్యవసాయ గణాంకాల లెక్కల ప్రకారం 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం కమతాల సంఖ్య 64 లక్షలు. అందులో దాదాపు 22 లక్షల కమతాలు కౌలు రైతులవే. వారి సాగు చేస్తున్న భూమి 42% గా ఉంది. ప్రతి ముగ్గురు రైతుల్లో ఒకరు కౌలురైతే. 91% కౌలు చెల్లింపు నగదు రూపంలో ఉండగా, 7.5 శాతం పంట రూపంలో చెల్లిస్తున్నారని, 38.3% ఒప్పంద సమయంలోనే పూర్తిగా కౌలు చెల్లిస్తుంటే, 20.5% సగం కౌలు ముందు సగం తర్వాత చెల్లిస్తున్నారని, 41% కౌలు పంట కోతల తర్వాత చెల్లిస్తున్నారని రైతు స్వరాజ్ వేదిక స్టడీ తెలియచేస్తున్నది. రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య, కౌలు భూమి విస్తీర్ణం నిరంతరం పెరుగుతూ ఉంది. అత్యధిక మంది కౌలుదారులు ముందుగానే కౌలు డబ్బులు చెల్లించి భూమి సాగు చేస్తున్నారు. పంట నష్టపోయిన సందర్భంలో ఎటువంటి సహాయం అందక అప్పుల్లో కూరుకుపోతున్నారు. భూమిని కౌలుకు ఇవ్వటం ప్రోత్సహించాలని ప్రపంచ బ్యాంక్ చెప్పినందుకు భారతదేశ రాష్ట్ర ప్రభుత్వాలు, భూసంస్కరణలు అమలు జరపకుండా భూమిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నారు. దీన్ని సమర్థించుకోవటానికి చిన్న కమతాల వ్యవసాయం లాభదాయకం కాదని, ఉత్పాదక పెరగదనే ప్రచారం ప్రారంభించారు. వాస్తవంగా చిన్న కమతాల వల్లే ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని అనేక సర్వేలు వెల్లడించాయి. మోడీ ప్రభుత్వ సూచనల మేరకు నీతిఆయోగ్ భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం మెరుగు పరచటం కోసమంటూ 2016లో వ్యవసాయ భూమి కౌలుపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. ఈ నమూన చట్టంలో ప్రభుత్వ అందించే అన్ని రకాల సహాయాలకు కౌలురైతులు అర్హులు అయ్యే విధంగా చట్టం రూపొందించినట్లు చెప్పింది. యజమానికి పూర్తి భద్రత కల్పిస్తూ, కౌలు రైతుకు భూమిపై ఎటువంటి హక్కు ఉండదని, దీర్ఘకాలికంగా భూమిని కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమిని పొందలేడని, ఎలాంటి సమయంలోనైనా కౌలుదారుని ముందుగా హెచ్చరించి కౌలు రద్దు చేసుకోవచ్చని నమూన చట్టంలో పేర్కొన్నారు. భూపంపిణీ గురించి చట్టంలో ప్రస్తావనే లేదు. గత కౌలుదారీ చట్టాల్లోనూ, నీతిఆయోగ్ నమూనా చట్టంలో గాని కౌలురైతుకు ఎటువంటి హక్కులు లేవు. భూయజమాని ఇష్టాయిష్టాలపై భూమి కోసం కౌలు రైతు ఆధారపడి ఉండాలి. ఇలాంటి చట్టాలు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించవు. మానవ మనుగడకు వ్యవసాయం ప్రధాన జీవనాధారం. అలాంటి వ్యవసాయంలో ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతాంగం పరిస్థితి ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. సేద్యపు ఖర్చులు ఎక్కువ కావటం, అందుకు అనుగుణంగా పంటలకు ధరలు లభించకపోవటం, సంస్థాగత రుణాలు అందక అధిక వడ్డీలకు అప్పులు చేయటం, ప్రభుత్వం ప్రకటించే పరిహారాలు అందకపోవటం వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో రైతు కుటుంబంపై 1,53,113 ఉండగా, కౌలు రైతు కుటుంబాలు మాత్రం సగటున 2.70 లక్షల రూపాయల అప్పుల్లో ఉన్నారు. ఇందులో రెండు లక్షలు ప్రైవేట్ వ్యక్తుల నుండి అధిక (24% నుండి 60% వరకు) వడ్డీలకు అప్పులు తీసుకున్నారు. రైతుల ఆత్మహత్యల్లో కూడా కౌలు రైతులు సంఖ్య ఎక్కువగానే ఉంది. పాలక ప్రభుత్వాలన్నీ భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడుతూ పేద, కౌలు రైతుల వ్యతిరేక విధాలు అనుసరిస్తూ ఉన్నాయి. ప్రభుత్వాలు చేసిన కౌలు చట్టాలన్నీ అందుకు అనుగుణంగానే ఉన్నాయి. ఈ చట్టాలేవి కౌలు రైతుల సమస్యలు పరిష్కరించలేక పోయాయి.

# శనీశ్వర పూజతో అంతా శుభమే



“నీలాంజన సమాభాసం ! రవిపుత్రం యమాగ్రజం! ఛాయా మార్తాండ సంభూతం ! తం నమామి శనైశ్చరమ్” ! భారతీయుల జ్యోతిష శాస్త్రం ప్రకారం ‘శనీశ్వరుడు’, నవగ్రహాలలో ఒక గ్రహం. సూర్యుడు, చంద్రుడు, ఛాయా గ్రహాలైన రాహువు మరియు కేతువులతో కలిపి గ్రహాలు తొమ్మిది. గగన మండలంలో ఉన్న గ్రహాలకు భూమితో సంబంధం ఉంది. కాబట్టి తొమ్మిది గ్రహాల ప్రభావం భూమి మీద, భూమిపై ఉన్న ప్రతి చరాచర జీవుల పైన, నిర్జీవ, ఝుడ, నిర్లిప్త వస్తువుల మీద వుంటుంది. నవగ్రహాలలో ఒకటైన శని గ్రహం ఇందుకు బిన్నం కాదు. శని, శనిగ్రహం, శనేశ్వరుడు, శనీశ్వరుడు, అని పలు నామములతో పిలువబడి, గ్రహ రూపంలో పూజింపబడే ‘శని’ ఒక గ్రహదేవుడు. వారంలో ఏడవవారం శనివారం. శనికి మంద గమనుడు అని కూడా పేరు. శనై: క్రమతీతి అనగా అతినెమ్మదిగా కదిలేవాడు అని అర్థం. ఒకసారి సూర్యుని చుట్టి రావడానికి శనికి 30 సంవత్సరాలు పడుతుంది. శానైస్కర్య, అసిత, సప్తర్చి, క్రూరదృష్ట, క్రూర లోచనుడు, పంగు పాదుడు, గృధ్ర వాహనుడు మొదలైన పేర్లుకూడా ఉన్నాయి. సంఖ్యలలో ‘ఎనిమిది’ శనికి ప్రీతికరమయిన సంఖ్య. ఛాయదేవికి పుట్టిన సంతానం శనిదేవుడు. ఆయనకు ఛాయాపుత్రుడు అనే పేరు కూడా ఉంది. జీవుల జాతక చక్రాలపైన తన ప్రభావాన్ని ఎలా చూప బోతున్నాడో అని నిరూపించడానికి ఆయన జననం సూర్య గ్రహణములో జరిగింది. దేవతల్లో శని దేవుడికి విశిష్టమైన స్థానముంది. జీవులు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం కల్పించి, శిక్షించి, ధర్మాన్ని నిలిపే శని భగవానుడు యమ ధర్మరాజుకు అన్న. యముడు మరణానంతరం దండనలు విధిస్తే, శనిదేవుడు వారి వారి కర్మ ఫలములను బట్టి జీవులు బ్రతికి ఉండగానే హింసించి, యాతనలకు గురిచేసి శిక్షిస్తాడు. శనీశ్వరుడు గోచారస్థితి ఫలితంగా ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని, ప్రభావం పడితే అనేక ఇబ్బందులను కలిగిస్తాడు. హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ చతుర్దశి అనంతరం వచ్చే అమవాస్య రోజు శని జయంతి జరుపు కుంటారు. సూర్యదేవుని కుమారుడైన శని.. జ్యోతిష శాస్త్రం ప్రకారం మానవుల జీవితంపై తీవ్ర ప్రభావం చూపిస్తాడు. శనీశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి ఆయన అనుగ్రహం పొందితే కష్టాలు దూరమై.. అదృష్టం కలిసి వస్తుంది. దుష్టశక్తుల నుంచి మనల్ని మనం కాపాడు కోవడానికి శని దేవున్ని ప్రసన్నం చేసుకోవాలి. అంటే తైలాభిషేకం చేసి శాంతి పూజలు నిర్వహించాలి. బ్రహ్మ వైవర్త పురాణం ప్రకారం, పార్వతీ దేవి, నలుగు పిండి బొమ్మకు ప్రాణం పోసినప్పుడు, వినాయకుడు జన్మించాడు. సకల దేవతలు, నవగ్రహాలు ఆ బాల వినాయకుడిని చూడటానికి వచ్చారు. ఆ ముగ్ధ మోహన బాలుడిని అక్కడకు విచ్చేసిన దేవతలు, మునులు కనులార చూసి, దీవెనలు అందించి, పార్వతీ దేవికి మోదం కలిగించారు. శని భగవానుడు మాత్రం తల ఎత్తి ఆ బాలుని చూడలేదు. అందుకు పార్వతీదేవి కినుక వహించి, తన బిడ్డను చూడమని శనిని ఆదేశించింది. అయినా శని తన దృష్టి, ఆ బాల గణపతి పై సారించలేదు. తన దృష్టి పడితే ఎవరికైనా కష్టాలు తప్పవని ఎంత నచ్చచెప్పినా, మాతృ గర్వంతో శనీశ్వరుడి సదుద్దేశం తెలుసుకో లేక, పార్వతీ దేవి తన కుమారుని చూడమని పదే పదే శనిని ఆదేశించింది. శని తల ఎత్తి చూసిన కారణంగా బాల గణపతి మానవ రూపంలో ఉండే తలను కోల్పోయినాడని బ్రహ్మ వైవర్త తదితరాలు తెలుపు తున్నాయి. శని భగవానుని జన్మ వృత్తాంతం విన్న విక్రమాదిత్యుడు ఆయనను పరిహాసమాడాడట! ఆ పరిహాసాన్ని విన్న శని కోపగ్రస్తుడై విక్రమాదిత్యుని శపించాడట. శనిని కించపరిచే విధంగా మాటలాడి, అవమానించి నందుకు ఫలితంగా విక్రమాదిత్యుడు అనేక కష్టాలు అనుభవించాడు. రాజ్యాన్ని పోగొట్టు కున్నాడు, చేయని దొంగతనపు నింద మోపబడి, పొరుగు రాజుచే కాళు ్ళ, చేతులు నరికివేయ బడ్డాడు. చివరికి, విసిగి వేసారి పోయి, బాధలు ఏమాత్రం భరించే ఓపికలేక, నిర్వీర్యుడై, భ్రష్టుడై, చేసేదిలేక, తనను కనికరింపమని శనిదేవుని అత్యంత శ్రద్ధతో, ఆర్తితో, భక్తితో ప్రార్థించగా, విక్రమాదిత్యుని భక్తికి సంతృప్తి చెందిన శనీశ్వరుడు తిరిగి అతని పూర్వ వైభవం ప్రాప్తింప చేసాడు. శని దశ దుష్ప్రభావాలతో బాధపడే వారు, భక్తితో శని దేవునికి నూనె సమర్పిస్తే చెడు ఫలితాలు పోతాయని విశ్వాసం. శని దేవతను ప్రతిబింబించే నల్ల వస్తువులను... నల్ల ధాన్యాలు, నల్ల మినపప్పు, నల్ల నూనెలు, నల్ల ఆవులు, నల్ల బట్టలు, మొదలైనవి దానం చేస్తే చెడు ప్రభావాలు తొలగిపోతాయి. చీమలకు బెల్లాన్ని ఆహారంగా ఇస్తే శని సంతుష్టుడై ఉంటాడు. శని స్తోత్రాన్ని నిత్యం పఠిస్తే భగవంతుడి ఆశీర్వాదాలు పొందుతారు. జీవితంలో క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటోన్న సమయంలో సూర్య దేవుడి కుమారుడైన, శని దేవుడికి పూజ చేస్తే మంచి ఫలితాలుంటాయి. శనివారం ఉపవాసం ఉండి, శనీశ్వరుడి అనుగ్రహం పొందితే అదృష్టం కలిసి వస్తుంది. శని మనిషి చేసిన చెడు కర్మ ఫలితాన్ని తొలగిస్తాడు. జాతక రీత్యా శని పన్నెండవ ఇంట, ఒకటవ ఇంట, రెండవ ఇంట సంచరిస్తున్నప్పుడు, దానిని “ఏలినాటి శని” లేదా “సాడే సాతి” అంటారు. అయితే ఈ సమయంలో శని ఇచ్చే ఫలితం తాత్కాలికంగా చెడు అనిపించినా, అది ఆ వ్యక్తి భవిష్యత్తుకు ఎంతో సహాయ కారిగా ఉంటుంది. పూర్వ జన్మలో చేసిన పాపాల ప్రయత్నాన్ని కష్టాల రూపంలో శని ఈ సమయంలో తొలగిస్తాడు. తద్వారా ఆ వ్యక్తి కి మంచి భవిష్యత్తు కలుగుతుంది. మనం ఎంత కష్టం చేస్తే శని అంతా సంతృప్తి చెందుతాడు. కాబట్టి జాతకంలో కానీ, గోచారంలో కానీ, శని అనుకూలంగా లేని వ్యక్తులు శారీరకంగా కష్ట పడటం, అంటే ఇతరులకు సహాయం చేయడం మొదలైనవి చేస్తే ఆ చెడు ఫలితం తగ్గిపోయి శుభ ఫలితాలను శని ఇస్తాడు.

# నవయుగ వైతాళికుడు వీరేశలింగం



తెలుగులో తొలి నవల రచనకు నాంది పలికిన గొప్ప కవి ఆయన. మొదటి స్వీయ చరిత్ర రాసిన మహోన్నత వ్యక్తి ఆయనే. తెలుగులో తొలి ప్రహసనం వ్రాసింది కూడా ఆయనే. మొట్ట మొదటి వితంతు వివాహం జరిపించిన గొప్పతనం ఆయనదే. ఆయనే నవయుగ వైతాళికుడిగా ప్రఖ్యాత గాంచిన కందుకూరి వీరేశలింగం పంతులు.బాల్యవివాహాల రద్దుకోసం ఉద్యమించిన మహోన్నతుడు, గొప్ప సంఘ సంస్కర్త. మూఢ నమ్మకాలపై యుద్ధం ప్రకటించిన బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 రాజ మండ్రిలో జన్మించారు. బ్రిటిష్ హయాంలో బాల్య వివాహాల ను నిరసిస్తూ ఆయన పెద్ద ఎత్తున ఉద్యమమే నిర్వహించారు. దీంతోపాటు అనేక సంఘ సంస్కరణలకు పాటు పడ్డారు. సామాజిక దురాచారాల నిర్మూలన కోసం నిరుప మానంగా కృషి చేశారు. ఆధునికాంధ్ర సమాజ పితామహుడిగా కీర్తి గడించిన కందుకూరి, బాల్య వివాహాలు రద్దు కోసం ఉద్యమిస్తూనే .. వితంతు వివాహాలు జరిపించాలని కోరేవారు. దేశంలో మొదటి వితంతు వివాహం జరిపింది ఆయనే. సాహితీ వ్యాసంగంలోనూ విశేషంగా కృషిచేశారు కందుకూరి వీరేశలింగం పంతులు. బహుముఖ ప్రజాశాలి అయిన కందుకూరి. మొట్టమొదటి సహవిద్యా పాఠశాలను కూడా ప్రారంభించారు. తెలుగులో తొలి నవల వ్రాసింది. మొదటి స్వీయ చరిత్ర రాసింది కూడా ఆయనే. అంతేగాక తొలి ప్రహసనం కూడా కందుకూరి చేతినుంచి జాలువారింది. కందుకూరి జయంతిని నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటారు. జాతికి నవయుగ వైతాళికుడు, సంఘ సంస్కర్త, మన తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి . సంఘ సంస్కరణకు, సామాజిక దురాచారాల నిర్మూలనకు, తెలుగు సాహితీ వ్యాసంగంలోనూ నిరుపమానమైన కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. యుగకర్త గా, హేతువాదిగా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఒక వ్యక్తిగా, సంఘసంస్కర్తగా, రచయితగా అనేక విషయాల లో ఆంధ్రులకు ఆయన ఆద్యుడు, ఆరాధ్యుడు. తెలుగు కవుల జీవిత చరిత్ర రాసిన మొదటి వ్యక్తి. విజ్ఞాన శాస్త్ర గ్రంథాలను తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు రచయిత. ఆంధ్ర దేశంలో బ్రహ్మ సమాజం స్థాపకులు. యువజన సంఘాల స్థాపన కూడా ఆయనతోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేశారు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పని చేసా రు. తాము నమ్మిన సత్యాన్ని, సిద్ధాంతాన్ని తు.చ. తప్పకుండా పాటించిన ఆదర్శ వ్యక్తి. యుగకర్త గా ప్రసిద్ధి పొందిన ఆయనకు గద్య తిక్కన అనే బిరుదు ఉంది. ఆంధ్ర సమాజాన్ని సంస్కరణాల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం. ఆయన చేసిన ఇతర సంస్కరణా కార్యక్రమాలొక ఎత్తు, వితంతు పునర్వివాహాలొక ఎత్తు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని విస్తృత ప్రచారం చేసారు.వీరేశలింగం హేతువాది. ఆయన జీవితం సంఘసంస్కరణ, సాహిత్య కృషి రెండింటితో పెనవేసు కు పోయింది. ప్రభుత్వంలోని అవినీతిని ఏవగించుకుని ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాన్ని, అబద్ధాలు ఆడక తప్పదని న్యాయవాద వృత్తిని వదులుకున్న వ్యక్తి అటువంటి దురాచా రాలపై ధ్వజమెత్తి, తన సంస్కరణా భిలాషను నిరూపించు కున్నారు. ఉన్నత విద్యానంతరం వీరేశలింగం అధ్యాపక వృత్తిని చేపట్టారు. రాజమండ్రి, కోరంగి, ధవళేశ్వరం, మద్రాసులలోని పాఠశాలల్లో పని చేశారు. అధ్యా పకుడిగా పనిచేస్తుండడంతో ‘పంతులు’గారని, వీరేశలింగం పంతులుగా రని ప్రాచుర్యం పొందారు. సామా జిక రుగ్మతలను రూపుమాప డానికి 1876లో ఉపాధ్యావృత్తి నుండి జర్నలిస్టుగా మారి ‘వివేకవర్ధిని’ అనే మాసపత్రికను ప్రారంభించారు. మొదట ఈ పత్రిక మద్రాసు నుండి వచ్చేది. తర్వాత కొంతమంది స్నేహితులతో కలిసి, రాజమండ్రి లోనే సొంత ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి పత్రికను నిర్వహించారు.ఆ రోజుల్లోనే లంచగొండితనం, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు%ొ% ఇలా ఎన్నో అన్యాయాలు సమాజంలో జరుగుతుండేవి. వాటిపైకి తన పత్రిక ‘వివేకవర్ధిని’ని ఆయన ఎక్కుపెట్టారు. ఉపన్యాసాలకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా, ఆచరణాత్మకంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. తొలి వితంతు పునర్వివాహాన్ని 11 డిసెంబర్ 1881న తన ఇంట్లోనే జరిపించారు. నవల, వ్యాసం, ఉపన్యాసం, విమర్శ వంటి ప్రక్రియలకు ఆద్యులు. తెలుగులో వచ్చిన తొలి సాంఘిక నవల ‘రాజశేఖర చరిత్ర’ (1878) పంతులు గారు రాసిందే. సంఘసేవలో వీరేశలింగం ఎంత కృషి చేసారో, సాహిత్యం లోనూ అంతే కృషి జరిపారు. చదువుకునే రోజుల్లోనే రెండు శతకాలు రాసాడు. పత్రికలకు వ్యాసాలు రాస్తూ ఉండేవారు. వివేకవర్ధనిలో సులభశైలిలో రచనలు చేసేవారు. వ్యావహారిక భాషలో రచనలు చేసిన ప్రథమ రచయితలలో ఆయన ఒకరు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు భాషల్లో అద్వితీయ ప్రతిభ కలవారు కందుకూరి. ఆయన 130కి పైగా గ్రంథాలు రాసాడు. అన్ని గ్రంథాలు రాసిన వారు తెలుగులో అరుదు. సాంఘిక దురాచారాలను సంభాషణాత్మకంగా, వినోదాత్మకంగా విమర్శించే ప్రహసనాల వంటి ప్రయోగానికి వీరేశలింగమే ఆద్యుడు.ఆంధ్ర సమాజాన్ని సంస్కరణల బాట పట్టించిన సంస్కర్త, వీరేశలింగం 1919 మే 27 న మరణించారు. వీరేశలింగం గొప్ప సంస్కర్తే కాదు, గొప్ప కవి, రచయిత. తెలుగు సాహిత్యంలో ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ లేదు. ఆయన రచనలు, కవిత్వాల్లో కూడా అభ్యుదయ భావాలు నిండి ఉండేవి. తెలుగు సాహిత్యంలో ఆయనకు సమున్నతమైన స్థానం ఉంది. నవలలు, కథలు, వ్యాసాలు అన్ని రకాల సాహితీ ప్రక్రియల్లో వీరేశలింగం గారు తన దైన ముద్ర వేశారు. తెలుగు సాహిత్యం ఉన్నంత వరకూ వీరేశలింగం ఉంటారు. సంస్కర ణోద్యమం ఉన్నంత వరకూ ఆయన పేరు చిరస్థాయిలో నిలుస్తుంది. ఆయన వ్యక్తి కాదు,గొప్ప వ్యవస్థ అనేది నూటికి నూరుపాళ్లు నిజం.

# పవన సుతుడు ఆంజనేయుడు

**బురిడి కంచరాం లో 46 అడుగుల అభయాంజనేయ విగ్రహం**

**29,30,31 తేదీలలో వైభవంగా ప్రతిష్ఠా కార్యక్రమం**

**పలు గ్రామాల్లో ఘనంగా చేపట్టిన శోభాయాత్రా కార్యక్రమం**

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.. - భక్తులతో కిటకిటలాడిన రహదారులు**

**జై హనుమాన్ అనే నామస్మరణతో మారుమ్రోగిన ప్రాంగణం**





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** సింధూర ప్రియుడు ,శ్రీరాముడిని నమ్మిన భక్తుడు ,నమ్మిన వారికి నేనున్నా అంటూ వరాలిచ్చే దేవుడు ఆంజనేయుడు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే అభయాంజనేయ స్వామి 46 అడుగుల విగ్రహాన్ని పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామంలో నిర్మించారు. ఈ మేరకు గణపతి సుబ్రమణ్య సహిత శ్రీ అభయాంజనేయ ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు పూనుకున్నారు. తేదీ 29,30,31 నెలలో వైభవంగా ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఖరారు చేశారు. ప్రతిష్ఠా మహోత్సవాలలో భాగంగా ఆదివారం నాడు జిల్లాలో పలు గ్రామాల్లో ఆంజనేయ స్వామి విగ్రహ శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంజనేయ స్వా బురిడికంచరాం నుండి ఎస్.ఎమ్ పురం, కేశవరావు పేట, శ్రీకాకుళం సింహద్వారం, కింతలి,కనిమెట్ట, దళ్లవలస, రాపాక, పొందూరు, గారపేట,రెడ్డి పేట , లోలుగు, నరసాపురం, అన్నంపేట, చిలకపాలం, నందివాడ మొదలగు గ్రామాల్లో శోభ యాత్ర ఘనంగా జరిపించారు.శోభ యాత్ర కార్యక్రమానికి సుమారు 300 పైగా భక్తులు తరలివచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం తో రహదారులన్నీ భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. జై హనుమాన్,జై శ్రీరామ్ అనే నామ స్మరణతో రహదారులు అన్నీ మారు మ్రోగాయి. ఈ శోభాయాత్ర కార్యక్రమానికి ఏపి సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి



శ్రీనివాసా నంద సరస్వతీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా లోనే రెండవ అతిపెద్ద అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని అలవరుచుకుని ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని తెలిపారు. ఆద్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ,అత్యంత పవిత్రమైన హిందూ ధర్మాన్ని ప్రతీ ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఆరాధించాలన్నారు. హిందువులంతా ఏక తాటిపై నిలబడి హిందువులపై , హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండించాలని కోరారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మూడు రోజుల పాటు బురిడి కంచరాం గ్రామంలో కన్నులపండువగా నిర్వహించే ప్రతిష్ఠా కార్యక్రమాలకు భక్తులు తరలి రావాలని పిలుపునిచ్చారు. మహోత్సవాల్లో భాగంగా 31 తేదీన ఆలయ ప్రాంగణంలో అఖండ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ క్యాంపులో పాల్గొన్న ఎస్కే పిఎన్‌సిసి విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య**



**గుంతకల్లు మే 26 (ప్రజా జ్యోతి) :** స్థానిక ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) గుంతకల్లు లో ఫైనల్ బీఎస్సీ చదువుతున్న వి.శ్రీ భవాని,డి.శివకృష్ణ నేషనల్ క్యాంప్ లో పాల్గొనడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ డైరెక్టరేట్, నిజామాబాద్ 9 తెలంగాణ బెటాలియన్ అడ్వాన్స్ లీడర్షిప్ క్యాంప్ -%××% 14 మే నుండి 25 మే 2025 వరకు నిర్వహించారు. ఈ క్యాంపులో మొత్తం ఐదు రాష్ట్రాల ఎన్సిసి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ మరియు ఒరిస్సా రాష్ట్రాలకి చెందినటువంటి ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.క్యాంపులో భాగంగా ఎన్సిసి విద్యార్థులకు ఫిజికల్ యాక్టివిటీస్, డ్రిల్, ఉత్తమ అధ్యాపకులచే కమ్యూనికేషన్ స్కిల్స్, శ్రీమతి భాగ్యశ్రీ గారిచే మోటివేషనల్ స్పీచ్, ఎస్ ఎస్ బి క్లాసెస్, మరియు కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించారు. వివిధ రకాల పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ క్యాంప్ ఎన్సిసి విద్యార్థులకు అనేక విధాలుగా ఉపయోగపడు తుంద అని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అడ్వాన్స్ లీడర్షిప్ క్యాంప్ -%××% 2025 లో పాల్గొన్న ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు వి. శ్రీ భవాని మరియు డి. శివకృష్ణ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య , వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవిశంకర్ శర్మగారు ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ సి. బాలకృష్ణ, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులందరూ వి. శ్రీ భవానిని డి. శివకృష్ణను అభినందించారు.

## యోగా తో సంపూర్ణ ఆరోగ్యం

**ప్రతీ ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి**

**ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ సునీల్ కుమార్**





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** యోగాను దైనందన జీవితంలో భాగం చేసుకుంటే మానసిక ,శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తుందని ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ సునీల్ కుమార్ అన్నారు. ప్రధాని మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ ఆవరణంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసనాలు వేస్తూ , యోగా ప్రాముఖ్యతను వివరించారు.నేడు యాంత్రిక జీవితంలో మనిషి ఒత్తిడికి గురై శారీరక ,మానసిక వ్యాధులకు గురి అవుతున్నారని తెలిపారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా వ్యాధులు దరి చేరవని, యోగా అనేది మానసిక ప్రశాంతత సాధించడానికి ఉత్తమమైన మార్గమని తెలిపారు. యోగా లో ఉండే శ్వాస క్రియ ప్రక్రియలు ,ఆసనాలు మనసుని శాంతింప చేసి మానసిక శ్రేయస్సును మెరుగుపరుస్తాయన్నారు.క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చునని సూచించారు. వ్యక్తి ఆరోగ్యకరంగా జీవించాలంటే యోగా దినచర్యగా అలవాటు చేసుకోవాలని తెలిపారు.

# గురుకుల ప్రవేశాల్లో ముప్పాళ్ళ విద్యార్థినిల ప్రతిభ



**చందర్లపాడు, మే 26 - ప్రజా జ్యోతి** చదువు అంటేనే కార్పొరేట్, కార్పొరేట్ స్కూలు ఐతేనే చదువు అనుకుంటున్న తల్లిదండ్రుల అపోహ. వేలల్లో ఫీజులు కట్టి చదివిస్తేనే మా పిల్లలకు బంగారు భవిష్యత్తు అని ఆలోచించే ఈ రోజుల్లో కూడా కార్పొరేట్ కు దీటుగా మేమున్నాము అంటూ పిల్లలకు పుస్తకాలు, బ్యాగులు, బట్టలు, మంచి ఆహారం అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ కు దీటుగా కాంపిటేషన్ ఎగ్జామ్స్ కు శిక్షణ ఇచ్చి 100% సీట్లు సాధించిన ముప్పాళ్ళ హరిజనవాడ ప్రాథమిక పాఠశాల. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామం లో 2025- 26 విద్యా సంవత్సరము నకు గాను సాంఘిక సంక్షేమ( డా" బీ. ఆర్ అంబేద్కర్) గురుకుల పాఠశాల వారు నిర్వహించిన 5వ తరగతి ప్రవేశ పరీక్ష నందు ముప్పాళ్ళ ప్రాథమిక పాఠశాల నుండి 6గురు విద్యార్థులు పరీక్షకు హాజరై 6 గురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యా యులు చిరుమామిళ్ల శివాజీ తెలియజేశారు. మొదటి జాబితాలోనే విద్యార్థులు కోండ్రు శ్రీనిధి, అఖిల, ఉమారాణి, కుక్కల రేచల్ జెస్సి, ఉప్పెల్లి శ్రీలక్ష్మి, కొమ్ముకూరి అమ్ములు సీట్లు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా ఉపాధ్యాయులు అనంత శ్రీనివాసరావు, వాసిరెడ్డి విజయ కుమారి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలకు తమ పిల్లలను సంసిద్ధులను చేయడం వలన తమ పిల్లలు ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి సీట్లు సంపాదించారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 14 ఏళ్ల తరువాత బండిమ్మతల్లి అమ్మవారి పండుగ చాటింపు..



**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.**

**శృంగవరపుకోట,** సీతంపేట గ్రామంలో ఈ నెల 31 వ తేదీ శనివారం నాడు తోలేళ్ళు, జూన్ నెల 1 వ తేదీ ఆదివారం నాడు అనుపు కార్యక్రమం నిర్వహించేందుకు శనివారం సాయంత్రం చాటింపు కార్యక్రమం గ్రామపెద్దలు నిర్వహించారు.14 సంత్సరాల క్రితం ఈ పండుగను నిర్వహించి తిరిగి 14 ఏళ్ల తరువాత బండమ్మ తల్లి పండుగ నిర్వహించటం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంతో ప్రాముఖ్యతను సంతరిం చుకుంది. శనివారం సాయంత్రం గ్రామ శివారునున్న బండమ్మ తల్లి గుడి వద్ద పూజలు నిర్వహించి అక్కడ నుండి గ్రామం అంత తిరిగి చాటింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ రోజు నుంచి ప్రతి రోజు గ్రామంలో పండుగ వాతావరణం తో అనేక రకాల వేషాలతో ఎంతో సంబరంగా ఈ తొమ్మిది రోజులు పండుగ నిర్వహించుకుంటారని గ్రామ పెద్దలు, పండుగ తెలిపారు.

## కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులుగా ఎవరిని ప్రకటించలేదు... పార్టీ నాయకులు

**తెలుగు యువత ఉపాధ్యక్షులు అరేటి వీర పండు**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 26** నిన్న జేష్ట రామకృష్ణ ఇంటి దగ్గర జరిగిన కార్యక్రమం ఆయన సొంత కార్యక్రమని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కాదని ఆయనను కొయ్యలగూడెం గూడెం పట్టణ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నికను జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసులు, పోలవరం నియోజకవర్గం పరిశీలకులు వెంకటనారాయణ, కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి. నరేష్, పట్టణ అధ్యక్షుడిగా జేష్ట. రామకృష్ణ, అనే ప్రకటించలేదని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎవరు ఆందోళన చెందనవసరం లేదని మండల ఉపాధ్యక్షులు ఆరేటి. వీరపండు అన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ మహానాడు ఈనెల 27,28, 29 తేదీలు పూర్తి అయిన తర్వాత జూన్ మొదటి వారంలో అందరి సమక్షంలో పట్టణ అధ్యక్షుని ఎన్నుకోవడం జరుగుతుందని కావున అప్పటివరకు వదంతులను కార్యకర్తలు, నాయకులు నమ్మవద్దని అందరూ సమన్వయం పాటించాలని తెలియజేశారు. కొయ్యలగూడెం పట్టణ కమిటీ సమావేశం తేదీని త్వరలో ప్రకటించడం జరుగుతుందని నాయకులు తెలియజేశారు.

## క్రియాశీలక వాలంటీర్లు శ్రీనివాస్ పండు మరియు చిరంజీవి అన్నవరం గ్రామంలో సుమారు 300 సభ్యత్వాలు



**ప్రజా జ్యోతి రిపోర్టర్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీ మేడిశెట్టి సూర్యకిరణ్(బాబి) గారి అధ్యక్షతన జనసేన మండల పార్టీ అధ్యక్షులు శ్రీ గాబు.సుభాష్ గారి ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలకు క్రియా శీలక కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి సూర్య కిరణ్(బాబి) గారు మాట్లాడుతూ క్రియాశీలక వాలంటీర్లు శ్రీనివాస్ పండు మరియు చిరంజీవి అన్నవరం గ్రామంలో సుమారు 300 సభ్యత్వాలు చేశారు అని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు శ్రీ కరణం సుబ్రహ్మణ్యం గారు,జనసేన మండల ఉప అధ్యక్షులు తలపంటి.బుజ్జి గారు,మండల కార్యదర్శి తుమ్మల. సత్యాందర్ గారు,మండల సంయుక్త కార్యదర్శి గుండబిల్లి.ప్రసాద్ గారు, కత్తిపూడి గ్రామ అధ్యక్షులు పోసిన.శ్రీను గారు,అన్నవరం జనసేన నాయకులు శ్రీహర్ష గారు,నాగు గారు,దుర్గ ప్రసాద గారు,సురేష్ గారు,%దీణ% ప్రసాద్ గారు,పండు గారు,కర్రి.శివ గారు,రామకృష్ణ గారు, నరసింహ మూర్తి గారు,అప్పారావు గారు,కీర్తి.కుమార్ గారు,పిల్లి.దుర్గ గారు,గౌతు.బుజ్జి గారు మరియు జనసైనికులు పాల్గొన్నారు

## జనసేన సభ్యత్వ కార్డుల పంపిణీ



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** బూర్జ మండలం, బోరగవలస గ్రామంలో జనసేన పార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర (మండల అధ్యక్షులు), కోరుకొండ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన సభ్యత్వాలు చేసుకున్న కుటుంబ సభ్యులు ఇంటి ఇంటికి వెళ్లి నమోదు కార్డులను అందజేస్తూ ,సభ్యత్వం ఒక్క గొప్పతనం గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. పార్టీ బలోపేతమే తమ చేయమన్నారు. అనంతరం పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటుందని అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు మూడడ్ల కన్నబాబు, సెపెన రమేష్(మండల ఉపాధ్యక్షులు), బొంగు బాలకృష్ణ,యారబాటి చిట్టిబాబు, చాపల కృష్ణ, సేపేన బెనర్జీ, మూడడ్ల హరిబాబు,తొక్క చిన్న కృష్ణ, కరణం రాంబాబు, బోర్గవలస జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారం కొరకై సిపిఎం పార్టీ ప్రజా పోరుయాత్ర

**గుంతకల్లు మే 26 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకై ...ప్రజా పోరు యాత్రను సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.నల్లప్ప ప్రారంభిస్తూ పట్టణంలో 24, 25 వార్డుల యందు యాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 123 పట్టణ ప్రాంతాలలో 463 కోట్ల ఆస్తి ఇంటి పన్ను భారం మోపేందుకు మున్సిపాలిటీ లకు జీవోలు జారీ చేసింది.గత వైసిపి ప్రభుత్వం చేసిన జివో ప్రతి ఏడాది ఆస్తి పన్ను సంవత్సరానికి 15% ఆటోమెటిగ్గా పెంచుకునే విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర పాలనలో ఆ 15% రద్దు చేయకపోగా ఈ 15% తో పాటు అదనంగా రాష్ట్ర ప్రజల మీద 20% అదనంగా భారం మోపనుంది.ఈ భారం గుంతకల్లు పట్టణ ప్రజల మీద 2 కోట్ల 36 లక్షల రూపాయలు భారం పడనుంది.దీని ప్రకారం ప్రస్తుతం ఇంటిని,ఖాళీ స్థలాలను కొలతలు వేస్తారు. నిబంధనలు అతిక్రమించిన వాటికి అదనంగా పెంచుతారు. ఇంట్లో సొంత ఉపాధి కోసం షాప్ పెట్టుకుంటే వాణిజ్య పన్ను కిందికి మారుస్తారు. వృత్తి పన్ను దారి మళ్ళిస్తారు. ఇందులో భాగంగానే జూన్ నెల నుండి మున్సిపల్, సచివాలయాల అధికారులు సిబ్బంది ఇంటింటికి సర్వేలు చేపడుతున్నారు. పట్టణ ప్రజల మీద అదనపు భారాలు మోపే ఈ సర్వేలను




ప్రజలు అడ్డుకోవాలన్నారు.ఈ ప్రజా పోరు యాత్రలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, సురేంద్రబాబు,రంగమ్మ,పట్టణ కమిటీ సభ్యులు తిమ్మప్ప, ఓబులేసు,అబ్దుల్లా,షాషా, రాము నాయక్, జయమ్మ, ఖాదర్ బాషా,డేనియల్, ఈరన్న, నాగరాజు,ప్రభాస్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి. నాగేంద్ర





**తాళ్లపూడి, మే26, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి ప్రజా సమస్యలపై బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మరియు బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ ని కలిసి నియోజకవర్గంలో సమస్యలను తెలియజేయడం జరిగింది. తాళ్లపూడి నుండి కొవ్వూరు ఏటిగట్టు రోడ్డు మీదగా వెళ్లే రహదారిలో ఇసుక ర్యాంపు నుండి డంపింగ్ యార్డ్ కు తీసుకు వెళ్తున్న తరుణంలో రోడ్డు మీద ఇసుక జారీ అనేక ప్రమాదాలు బారిన ప్రజలు పడుతున్నఇబ్బందులు పడుతున్నారని, ఇసుక ఓవర్ లోడ్ మరియు నిబంధనలను అధిగమించి రాత్రిపూట ఇసుక రవాణా చేయడం వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అన్నారు. వారికి తెలియజేయడం జరిగిందన్నారు. తాళ్లపూడి మండలంలో తాళ్లపూడి గ్రామంలో ఉన్న బస్టాండ్ ప్రజలకు ఉపయోగపడకుండా మారుమూల ఉండడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తాళ్లపూడి మెయిన్ రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా చిన్న తేలికపాటి వర్షం కూడా ప్రధాన రహదారి జలమయం అయి వాహనదారులకు వర్తక వ్యాపారులకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లో రైతులు రైస్ మిల్లర్లకు ధాన్యం తరలించిన ఈరోజు కూడా వారికి డబ్బులు జమ కాకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్న సమస్యను తెలియజేసి దీని త్వరగా తిన వారి అకౌంట్లో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని వారిని కోరడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరగతిన వాటికి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ, సీనియర్ నాయకుల ఇమ్మని అనసూయ, వెలుగుబంటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాజేష్, తిరుమల శెట్టి కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఇసుక రవాణా విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలి

**తాళ్లపూడి, మే26, ప్రజా జ్యోతి న్యూస్** ఇసుక స్టాక్ పాయింట్స్ ద్వారా ఇసుక రవాణా వ్యవస్థ నేపధ్యంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కొవ్వూరు మండలం అరికిరేవుల, కుమార దేవరం ఇసుక స్టాక్ పాయింట్లను ఆర్డీవో రాణి సుస్మిత, తహసిల్దార్ ఎమ్. దుర్గా ప్రసాద్ తదితరులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, స్టాక్ యార్డు, స్టాక్ పాయింట్స్, ఇసుక రీచ్ లు నుంచి వాహనాలు ద్వారా ఇసుక రవాణా చేసే మార్గం రహదారిపై ఇసుక జారీ పడడం వలన అనేక ప్రమాదాలుజరుగుతున్నాయన్నారు. అటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా క్షేత్ర స్థాయిలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పరిమితికి మించి ఇసుక రవాణా, ఇసుక రవాణా చేసే వాహనాలు పై టార్పాలిన్ సరిగ్గా ఉందో లేదో క్షుణ్ణంగా పరిశీలన చేసి తదుపరి మాత్రమే ఆయా పాయింట్స్ నుంచి బయటికి



రావాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఆయా స్టాక్ పాయింట్ నిర్వహణ చేసే ఏజెన్సీస్, పర్యవేక్షణ చేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు.కలెక్టర్ వెంట ఆర్డీవో రాణి సుస్మిత, తహసిల్దార్ ఎమ్ దుర్గా ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.అనంతరం ఆర్డీవో రాణి సుస్మిత, స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత రీచ్ పాయింట్స్, ఇసుక స్టాక్ పాయింట్ నిర్వాహకులతో, ఇతర సమన్వయ శాఖల అధికారులతో సిబ్బందితో సమావేశం నిర్వహించి, జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను అనుసరించి తగిన సూచనలు చేయడం జరిగింది

# బ్లాక్ బర్లీ పొగాకు ను కంపెనీలు వేగంగా కొనుగోలు..

**అధికారులను ఆదేశించిన**

**జిల్లా కలెక్టర్ వెంకట మురళి..**

**బాపట్ల, మే 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బ్లాక్ బర్లీ పొగాకు పంటను కంపెనీలు వేగంగా కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం స్థానిక పిజిఆర్ఎస్ హాలులో జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. పొగాకు కొనుగోలులో సమస్యల పరిష్కారం కోసం పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పొగాకు రైతుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు సంక్షోభంలో ఉన్నందున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పొగాకు కొనుగోలుపై ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొగాకు కొనుగోలు తర్వాత పంట నిల్వ చేయడానికి అవసరమైన గోదాములు గుర్తించి, సిద్ధంగా ఉంచాలన్నారు. పొగాకు కొనుగోలు ముగిసే వరకు పొగాకు కంపెనీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో వీడియో, టెలి కాన్ఫరెన్స్ లు నిరంతరాయంగా నిర్వహిస్తామన్నారు. మంత్రి సమక్షంలో జరిగిన ఒప్పందాల మేరకు పొగాకు కొనుగోలులు జరగాలన్నారు. అలాగే ధాన్యం సేకరణ వేగం పుంజుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 33,200 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరగ్గా, ఇంకా 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉందన్నారు.యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా ఈనెల 27వ తేదీన బాపట్లలోని భావపురి మందిరం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై జిల్లా స్థాయి కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా అధికారులు, వారి సిబ్బంది మొత్తం హాజరు కావాలన్నారు. అదే మాదిరిగా ఈనెల 31వ తేదీన సూర్యలంక సమీపంలోని అటవీ శాఖ నగర వనంలో భారీ




స్థాయిలో యోగాసనాల కార్యక్రమం జరపాలన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమంపై మాట్లాడారు. అవాంతరాలు ఏర్పడకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు, ధ్రువీకరణ పత్రాలు సేకరించాలన్నారు. ఐ వి ఆర్ యస్ ఫిర్యాదులపై అధికారులు తక్షణమే విచారణ జరపాలన్నారు. 16 రకాల ప్రభుత్వ సేవల గురించి ప్రజల స్పందనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. జూన్ 22వ తేదీ తర్వాత గ్రామీణ ప్రాంతాలలోని రహదారుల వెంట చెత్త కనిపించకూడదు అన్నారు. ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**కంచికచర్ల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై బి. రాజు**

**కంచికచర్ల, మే 26 – ప్రజాజ్యోతి** వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కంచికచర్ల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై బి. రాజు హెచ్చరించారు. మండల పరిధిలోని స్థానిక కంచికచర్ల లోని పలు సెంటర్ వద్ద సోమవారం వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ట్రాక్టర్లు వాహన డ్రైవర్లు, లౌడ్ స్పీకర్ తో ప్రయాణిస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నా డ్రైవర్ల తీరు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆటోలు డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకోకుండా ఉండాలని తెలియజేశారు, ద్విచక్ర వాహనాలపై వాహనదారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్ , వాహనానికి సంబంధించిన సరియైన పత్రాలు కలిగి ఉండాలి , వాహనదారులు త్రిబుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనదారులపై చర్యలు వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు...



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ 26** పోలవరం మండలం మాజీ శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలను ఆయన నివాసము వద్ద నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మీరు మరెన్నో ఆనందకరమైన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నరేంద్ర వర్మ చెక్కు కాదు...చైతన్యాన్ని ఇచ్చారు

**తెలుగుదేశం పసుపు పండగకు బలంగా నిలిచిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ....**

**10 లక్షల విరాళంతో మహానాడు నిర్వహణకు తోడ్పాటు....**



**బాపట్ల మే 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కడపలో ఘనంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు 2025 కార్యక్రమానికి బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ.10 లక్షల విరాళాన్ని ప్రకటించారు ఈ విరాళాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కి ఆయన సోమవారం అందజేశారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఈ తొలి మహానాడు పార్టీకి ఎంతో కీలకమైనది రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చే కార్యకర్తలు, నాయకుల కోసం అన్ని వసతులతో మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి ఈ మహాసభలు విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునివ్వాలి, అని ఆకాంక్షించారు పార్టీ కార్యకర్తలు అభిమానులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బస భోజన ఏర్పాట్లను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు

## వీ.ఆర్పీ అవినీతిపై ఎంపీ.డీ.వో.ఎమ్మా.ర్వో కు.

**బారోజల గ్రామ ఉపాధి కూలీలు ఫిర్యాదు.**



**అనంతగిరి మే.26 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ :** శంకర్. రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న. కూలీల నే టార్గెట్ చేస్తూ వారి పొట్టలు కొడుతూలక్షలాది రూపాయలు సంపాదనలో మునిగి తేలుతున్న కొందరు వీ.ఆర్పీ.ల బాగోతం.అవినీతి వంటి కార్యక్రమాలు ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. అనంతగిరి మండలం.అనంతగిరి గ్రామ పంచాయతీ పరిధి బా రోజుల గ్రామ క్లస్టర్ పరిధిలో వి.ఆర్ పి.గా విధులునిర్వహిస్తున్న శెట్టి శాంతి పలు అవినీతి.అక్రమాలకు పాల్పడిందంటూ బారోజల గ్రామస్తులు సమరెడ్డి సింహాద్రి. సమరెడ్డి స్వామి. సమరెడ్డి సుబ్బారావు కొర్ర అర్జున్ తదితరులు అనంతగిరి ఎం.పీ.డీవో.కు ఎమ్మార్వో కు లిఖితపూర్వకముగా ఫిర్యాదు చేశారు. కొత్త జాబ్ కార్డ్.పాత జాబు కార్డ యాడింగ్ ల కొరకు ఒక్కొక్క వ్యక్తి నుండి వెయ్యి రూపాయలు చొప్పున ఈ విధంగాసుమారు 20.మంది గ్రామస్తుల నుండి వీ.ఆర్పీ. అక్రమంగా డబ్బులు వసూలు చేసిందని ఫిర్యాదుదారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై ఎం.పీ.డీ.వో కుమారును ప్రజా జ్యోతి వివరణ కోరగా కూలీల ఫిర్యాదు మేరకు వీ.ఆర్పీపై విచారణ చేపట్టి వాస్తవాలు రుజువైతే కఠిన చర్యలు ఉంటాయని ఎం.పీ.డీవో వివరణ ఇచ్చారు.


# సిసిఆర్సి కార్డుల జారీ లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ వెంకట మురళి..**

**బాపట్ల, మే 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** సి.సి.ఆర్.సి కార్డుల జారీ లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు సీసీఆర్ సి కార్డుల జారీ, అన్నదాత సుఖీభవ పథక అమలుపై రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి సోమవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సీసీ ఆర్సీ కార్డుల జారీ జూన్ మాసంలోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్డులను నిజమైన రైతులకు ఇవ్వకుండా ఇతరులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. సిసిఆర్సి కార్డులను రెన్యువల్ చేసి వారికి బ్యాంకు రుణాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో ల్యాండ్ రికార్డులను ఆధార్తో అనుసంధానం చేయాలన్నారు. ఆధార్ తో లింక్ కానీ భూములను తహసిల్దార్లచే వాటిని వెంటనే అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో గత సంవత్సరం లక్ష సిసిఆర్ సి కార్డులకు గాను 92 వేల కుటుంబాలకు కార్డులు జారీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. వీరిలో 11370 కుటుంబాలకు 55 కోట్లు రుణం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మూడు లక్షల 41 వేల 974 మంది రైతులు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లాలో 80 శాతం ల్యాండ్ రికార్డులను ఆధార్తో అనుసంధానం చేసినట్లు చెప్పారు. మిగిలిన వాటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో సిసిఆర్సి కార్డుల లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.





## బాపట్ల పోలీస్ పిజిఆర్ఎస్ లో 59 అర్జీలు..




**బాపట్ల, మే 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్ నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను డిఎస్పీ మోయిన్ స్వీకరించారు. అర్జీదారులతో డి.ఎస్.పి ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా ఇచ్చారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు ఇతర పలు సమస్యల పై 59 అర్జీలు అందాయి. కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువ రేవుల మరమ్మతుల పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్.



**పోడూరు మే 26,ప్రజాజ్యోతి న్యూస్.** పోడూరు మండలం కొత్తపేట లోని చించునాడ వెల్లే పంటకాలువ రేవువులను మరమ్మతులు ను. సోమవారం గ్రామ సర్పంచ్ చెట్టిబత్తుల సువర్ణరాజు, ఉపసర్పంచ్ శీలం జయరామకృష్ణ దగ్గర ఉండి పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాలువ రేవులు సుమారు 10 రేవులుకు మరమ్మతులుకు ఆధునీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు.కాలువరేవుల్లో మెట్లు విరిగి మట్టి,చెత్తతో పేరుకుపోయి అద్వానంగా ఉన్నాయని అన్నారు. దీనితో మహిళలు రేవుల్లో నీటిని తీసుకెళ్లాడానికి ఇబ్బంది పడుతున్నారని, కాలువలో నీరు విడుదల చేసే సమయం దగ్గర పడటంతో పనులు వేగవంతం చేస్తున్నామన్నామని వారు తెలిపారు. కొత్తపేట, కుమ్మరి గుంట తదితర ప్రాంతాల్లో ఆధునీకరణ పనులు వేగవంతం గా చేపడుతున్నామన్నారు.

# వసతి గృహాలను ప్రారంభించి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాలి

**డిఆర్ఓ కి వినతిపత్రం అందజేసిన మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్.**

**పోడూరు, మే 26,ప్రజాజ్యోతి న్యూస్. (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ )** వసతి గృహాలను ప్రారంభించి బడుగు బలహీనవర్గాలకు అండగా నిలవాలని మాలమహానాడు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజు అన్నారు. సోమవారం డి ఆర్ ఓ కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజవర్గం ఆచంట వేమవరం ఆచంట గ్రామాల్లో ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలు ప్రారంభించారు కానీ ఇప్పటివరకు ప్రజల్లో అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. బడుగు బలహీన వర్గాల వారు వసతి గృహాల మీద ఆధారపడి చదువుకుంటున్నారని వారి ఆశలపై నీళ్లు చల్లవద్దని వసతిగృహాలు అంటే భయపడే పరిస్థితి నుండి వసతి గృహాల్లో చదువుకునేలాగా ప్రభుత్వాలు తగిన సదుపాయాలు కల్పించాలన్నారు.అలాగే సిబ్బందిని కూడా నియమించి బడుగు బలహీన వర్గాల వారి చదువులకు ఆటంకం లేకుండా ప్రభుత్వాలు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.జిల్లాలో ఉన్న వసతి గృహాలు కొన్నిచోట్ల అద్వాన పరిస్థితిలో ఉన్నాయని ప్రభుత్వం వాటిని కొత్తగా నిర్మించి పిల్లల భవిష్యత్తుకు ఇబ్బందులు లేకుండా చేయాలని వినతి పత్రంలో కోరారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నేతల సువర్ణ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి కోలాటి ప్రసాదరావు, భీమవరం నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు పెట్ట వినోద్ కుమార్, పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రవీణ్ ,ఉండి నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు జొన్నల వజ్రం, పెనుమంట్ర మండల అధ్యక్షులు కుసుమే వెంకటేశ్వరరావు, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.



## 28న సర్వసభ్య సమావేశము ...



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశము 28-05-2025 ఉదయం 11:00 గంటలకు ఎంపీపీ రామాంజనమ్మ అధ్యక్షతన జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి విశ్వమోహన్ మంగళవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు,సర్పంచ్ లు సంబంధిత మండల స్థాయి అధికారులందరూ పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో విశ్వమోహన్ తెలిపారు.దిగువ తెలిపిన వ్యవసాయం,గృహ నిర్మాణము,ప్రాథమిక విద్య,ఉపాధి హామీ పథకం,ఆర్డబ్ల్యూఎస్,ప్రజా ఆరోగ్యము,పశు పోషణ,స్త్రీ శిశు సంక్షేమము,మార్కెట్ యార్డ్,విద్యుచ్ఛక్తి, పారిశుధ్యము,వెలుగు,రెవెన్యూ శాఖ మరియు పౌరసరఫరాలు,పంచాయతీ రాజ్,అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశాలు పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మున్సిపాలిటీకి చెందిన రెండు స్థలాలు పరిశీలన..



**బాపట్ల, మే 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణ సుందరీకరణ లో భాగంగా బాపట్ల పురపాలక సంఘానికి చెందిన 1,2 వ వార్డు రామకృష్ణా పురం లో ఉన్న పురపాలక సంఘ చెరువు విస్తీర్ణం 3 ఎకరాల 39 సెంట్లు మరియు కర్లపాలెం రోడ్డు మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న పురపాలక సంఘ స్థలము 1 ఎకర 8 సెంట్ల స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులు శ్రీకాంత్ మరియు ప్రజ్ఞ సోమవారం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి తో కలిసి పరిశీలించారు. స్థలాలను నిరుయోగం కాకుండా పార్కులుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్పొరేషన్ సహకారం తో బాపట్ల పట్టణంలో త్వరలోనే 2 నూతన పార్కులు ఏర్పాటు చేసేందుకు శాసన సభ్యులు వేగెశన నరేంద్ర వర్మ సూచనాలను అనుసరించి త్వరలోనే అంచనాలు తయారు చేసి తగిన నిధుల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ యస్. యస్. ఎస్.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేక అద్వానం.


**ప్రభుత్వ కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో సర్పంచ్ కి వినతి.**



**పోడూరు/పెనుగొండ మే 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** సిద్ధాంతం గ్రామం ఘటాల దిబ్బశివారు ప్రభుత్వ కాలనీలో తిష్ట వేసిన సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిద్ధాంతం సర్పంచ్ చింతపల్లి చంటికి, కార్యదర్శి వై కిషోర్ బాబుకు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు సర్పంచ్ చంటి తో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా కాలనీలో త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, కాల్వ రేవు లేక ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. సర్పంచ్ వెంటనే స్పందించి కాలనీ ప్రాంతానికి వెళ్లి సమస్యలు పరిశీలించారు. త్రాగునీటి బోరు, రోడ్లు, వీధిలైట్లు, కాల్వలో ఒక రేవు నిర్మాణానికి ప్రజల సమక్షంలో హామీ ఇచ్చారు. అవసరమైన చర్యలు తీసుకోవడానికి సిబ్బందిని పిలిచి కార్యాచరణకు పూనుకున్నారు. ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు అంజూరు శ్రీనివాసు, అధికారులు, సిపిఎం నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్.కె పాదుషా, కప్పల రత్న రాజు పాల్గొన్నారు.

## తాళాలు వేసి ఉన్న ఇంట్లో చోరి

**తాళ్లపూడి ,మే 26, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి చెందిన జమ్ముల వీర వెంకట సత్యనారాయణ అను వ్యక్తి ఈ నెల 8 వ తారీఖున రాజమండ్రి బంధువుల ఇంటికి పెళ్ళికి వెళ్లి 12 వ తారీఖున వచ్చి చూసుకునేసరికి తాళాలు పగలగొట్టి లోపల బీరువా తలుపులు తెరిచి లాఖరు లో ఉన్నటువంటి 900 గ్రాముల వెండి సామాన్లు పోయాయని ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్ ఐ.టి. రామకృష్ణ తెలిపారు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై. తెలిపారు



## ఆర్టీసీ బస్సు ఢీకొట్టి యువకుడు గాయాలు

**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర** పల్లా సూర్యనారాయణ వంగర మండలం విజయనగరం %ఎఆర్% చెందిన వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా ఇనుపు ముక్కలు వ్యాపారం చేస్తూ సీతంపేట గ్రామంలో ఉంటున్నాడు. నిన్నటి దినము రాత్రి సుమారు 7 గంటల సమయంలో రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తుండగా వెనకనుండి విజయనగరం నుంచి ఎస్.కోట వస్తున్న ఆర్టిసి బస్సు స్పీడ్ గా ఆజాగ్రత్తగా వచ్చి వెనక నుండి గుద్దడం వల్ల తలకు రక్తం వచ్చి గాయం అయినది అంతటా అంబులెన్స్లో విజయనగరం హాస్పిటల్లో జాయిన్ చేసినారు.
కేసు రిజిస్ట్రేషన్ చేసి దర్యాప్తు చేయుచున్నాము



## కుక్కకాటుకు గురైన బాధితులను పరామర్శించిన మునిసిపల్ కమీషనర్



**బద్వేల్ మే 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో నిన్న సాయంత్రం నుండి ఈరోజు ఉదయం వరకు కుక్క హల్ చల్ చేసి పలువురిని గాయపరచడం జరిగింది. వారిని ఈరోజు బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ కమిషనర్ పరామర్శించి ఆసుపత్రి సూపరిండెంట్ డా.సుబ్బారెడ్డి గారితో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కూరగాయల మార్కెట్ దగ్గర ఒక వృద్ధ మహిళను గాయపరచగా మునిసిపల్ కమీషనర్ ఆమెను స్వయంగా ఆసుపత్రికి తీసుకువచ్చి అడ్మిట్ చేయించారు.

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 10,000 వేలు జరిమానా....



**బాపట్ల మే 26 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు. 2023 సంవత్సరం నవంబర్ లో బాపట్ల జిల్లా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 9వ తరగతి చదువుతున్న బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10,000/- జరిమానా విధిస్తూ ప్రత్యేక ఒంగోలు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ సోమవారం తీర్పు వెలువరించినారు. బాపట్ల జిల్లా వేటపాలెం గ్రామంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9 వతరగతి చదువుకుంటున్న 13 సంవత్సరాల మైనర్ బాలికను వారి ఇంటి సమీపంలో వుండే ముద్దాయి తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు (65 సం.లు) మాయ మాటలతో లోబరుచుకొని అత్యాచారానికి పాల్పడ్డాడు. ముద్దాయి నిర్వహిస్తున్న సిమెంట్ రాళ్ళ తయారీ ప్రదేశంలో ఆడుకోవడానికి వెళ్ళే మైనర్ బాలిక పై పలుమార్లు అత్యాచారంకు పాల్పడ్డాడు. ఎవరికైనా చెపితే చంపేస్తాను అని బెదిరించడంతో జరుగుతున్న దారుణం గురించి ఎవ్వరికీ చెప్పలేదు. బాలిక కడుపునొప్పితో బాధపడుతుండడంతో గుంటూరు జిజిహెచ్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చెక్ అప్ చేయించగా గర్భవతని తేలడంతో జరిగిన ఘటన బయటపడింది. విషయం తెలుసుకున్న బాధితురాలి తల్లి 2023 నవంబర్ 17 న తగు చర్య నిమిత్తం ఫిర్యాదు చేసింది. అప్పటి వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ జి.సురేష్ కేసు నమోదు చేసినారు. కేసు విచారణ అధికారి అప్పటి చీరాల డిఎస్పీ ఎస్. ప్రసాద రావు నేర స్థలాన్ని సందర్శించి, ప్రత్యేక్ష సాక్షులను విచారించి భౌతిక సాక్ష్యధారాలను సేకరించి ముద్దాయిలు నేరం చేసినట్లు తగిన సాక్షాదారాలతో నిరూపించి 24 కంటల్లోనే ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. తదుపరి నిపుణుల నివేదికను పొందుపరిచి సంబంధిత న్యాయ స్థానంలో న చార్జ్ షీట్ దాఖలు చేసినారు. ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్ట్ లో కేసు విచారణకు రాగ, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ ఆదేశాల మేరకు, చీరాల డిఎస్పీ ఎమ్.డి.మోయిన్ పర్యవేక్షణలో కోర్ట్ లైజనింగ్ ఏఎస్ఐ స్వామి, కోర్టు కానిస్టేబుల్ కరిముల్లాలు సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సరైన సమయంలో కోర్టుకు హాజరు పరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.శ్రీనివాసరావు కోర్టులో వాదోపవాదాలు వినిపించి నిందితులపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించారు. వాదోపవాదనలు విన్న ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ ముద్దాయికి 20 సం// కఠిన కారాగార శిక్ష రూ.10,000/- జరిమానా విధిస్తు సోమవారం తీర్పు వెలువరించారు. మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వ తరపున 6 లక్షల నగదు పరిహారం చెల్లించే విధంగా ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ మాట్లాడుతూ బాలికలపై, మహిళల మీద నేరం జరిగితే వేగంగా దర్యాప్తు చేసి నిర్ణిత గడువులోపు సంబంధిత కోర్ట్ లలో ఛార్జ్ షీట్ దాఖలు చేసి, కోర్ట్ లో జరుగుతున్న విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ, సాక్షులకు తగిన రీతిలో భయం లేకుండా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వడం వలనే కేసులలో నిందితులకు శిక్షలు పడుతున్నాయన్నారు. మహిళలపై జరిగే నేరాల మీద ప్రత్యేక దృష్టి సారించి కోర్టు ట్రైల్ మానిటరింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువల్లనే ఏ కేసులోను ముద్దాయి తప్పించుకొనే ఆస్కారం లేకుండా బలమైన సాక్షాలను న్యాయస్థానం ముందు ఉంచగలుగుతున్నామన్నారు. మహిళల మీద బాలికల మీద చెడు ఉద్దేశంతో ప్రవర్తించేవారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి వెలువరించిన తీర్పు నిదర్శనమని పేర్కొన్నారు. కేసు దర్యాప్తు వేగవంతంగా చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి, భౌతిక సాక్షాదారాలను కోర్టు వారికి సమర్పించి, ప్రత్యేక ఫోక్సో కోర్ట్ లో వేగవంతంగా ట్రయిల్ జరిగేవిధంగా పర్యవేక్షించుకుంటూ నేరం జరిగిన 18 నెలలోపే ముద్దాయికి కఠిన కారాగార శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కరోనా పేరిట ప్రజలను భయాందోళనకు గురిచేయకండి

### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల :** ప్రపంచ వ్యాప్తంగా కరోనా పేరిట జరిగిన విధ్వంసం మర్వక ముందే మళ్లీ మనల్ని భయాందోళనకు గురిచేసే గందరగోళం పునరావృతం అవుతుందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు.
సోమవారం కోరుట్ల పట్టణంలోని ఆయన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ కేవలం భయాందోళన వల్లే చాలా మంది గతంలో మృతి చెందారని ఇకపై అలాంటి సమస్యలు రాకూడదని దానికి దేశ పౌరులుగా మనందరి బాధ్యతగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న పుకార్లు నిజమైన వాటిని పదేపదే పెట్టడం వల్ల తీవ్ర ప్రాణనష్టం జరుగుతుందని అది గతంలో మనందరం సవి చూశామని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు, వైద్యులు వారి సిబ్బంది, పోలీసులు, రెవెన్యూశాఖ మరియు పాత్రికేయులు ప్రజలను అప్రమత్తం చేయడంలో వారిని రక్షించడంలో కీలక పాత్ర పోషించారని భవిష్యత్తులో కూడా వారి సేవలు వుంటాయని అలాంటి అప్పుడు సోషల్ మీడియాలలో

# కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఫసల్ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి

**హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఫసల్ బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ చింతల రామచంద్రారెడ్డి డిమాండ్ చేసారు. ఫసల్ బీమా కింద కేంద్రం ఇన్సూరెన్స్ ద్వారా రైతులకు నష్టం భరించేందుకు సిద్ధంగా ఉంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడం లేదన్నారు.సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాల యంలో మీడియా అమావేశం లో మాట్లాడుతూ ఎద్దేడిస్తే రైతులు ఎంతగా బాధపడతారో మనకు తెలుసు. రైతు ఏడిస్తే మన తెలంగాణ రాష్ట్రం కూడా బాధపడుతుంది.గతంలో కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల దుస్థితిపై పట్టించుకోలేదన్నారు.. ఈనాడు సుమారు 30 లక్షల టన్నులు వరిధాన్యం తడిసి పోయింది. ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.అ మహబూబ్నగర్ జిల్లాలో 51 ఏళ్ల గుగ్గులోత్ కిషన్, సూర్యపేట అన్నారం గ్రామంలో రైతు ఉప్పల వెంకన్న, జనగాం వెల్ది గ్రామంలో యాదగిరి వంటి రైతులు నష్టాల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 442 మంది రైతులు చనిపోయారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి పంటకు 2320 రూపాయల ఎంఆర్పీ అందిస్తోంది. పంట కొనుగోలు ఖర్చు అంతా కేంద్రమే భరిస్తోంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులకు పని కల్పించకుండా, పంట కొనుగోలు సరిగ్గా జరపకుండా రైతులను ఇబ్బందిపెడుతోంది.కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ ఇస్తూ, 10 రకాల పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించింది.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఫసల్



బీమాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు, రైతులను మోసం చేస్తున్నారు.ఫసల్ బీమా కింద కేంద్రం ఇన్సూరెన్స్ ద్వారా రైతులకు నష్టం భరించేందుకు సిద్ధంగా ఉంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడం లేదని విమర్శించారు.. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సౌర విద్యుత్ వ్యవస్థలు, 24 గంటల కరెంట్, నీరు అందిస్తున్నారు, కానీ తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కల్పించడం లేదు. మాన్సూన్ ముందస్తు హెచ్చరికలు వచ్చినా క్రాపింగ్ ప్లానింగ్ చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన ఆలోచన లేదు.రుణమాఫీ గురించి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక మాటలు చెప్పినా, ఎంత మందికి పూర్తిగా ఎంత రుణమాఫీ చేశారో చెప్పలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతులకు తీసుకున్న లోన్లపై వడ్డీ, చక్రవడ్డీ వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారు, మళ్లీ లోన్ దొరకడం లేదు.రైతు బంధు, రైతు కూలీలకు వాగ్దానం చేసినట్లుగా నగదు ఇవ్వడం లేదు, ఎందుకు ఇవ్వలేదు?డబ్బులు లేవని చెబుతూ హామీలు, పథకాలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు.కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ముందు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ఏవీ అమలు చేయకుండా రైతులను, మహిళలను, విద్యార్థులను, యువకులను మోసం చేసింది.ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానన్న డిక్లరేషన్ కూడా అమలు చేయలేదన్నారు.. రైతులు పండించిన ప్రతి పంట కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం మొత్తం నిధులు ఇస్తోంది.సుతిలి, సంచి, కాంటాకు, హమాలికి, ట్రాన్స్‌పోర్టేషన్, బ్యాంకులో మూడు నెలల కాలం వడ్డీ సహా అవసరమైన అన్ని డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ 30 లక్షల టన్నుల ధాన్యం కొనకపోవడం, రైతుల జీవితాలతో చెలగాటం చేస్తోంది.పీఎం కుసుమ్ పథకం క్రింద 4000 మెగావాట్ల సౌరశక్తి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 30-40%, రాష్ట్ర ప్రభుత్వం 30% సబ్సిడీ ఇవ్వాలి. కాని దాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం దీనిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని రామచంద్ర రెడ్డి దుయ్యబట్టారు.


## ప్రతి ఒక్క సమస్యను కచ్చితంగా పరిష్కరించాలి

**అదిలాబాద్ :** బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం మరింత ఎదుగుతుంది. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహణ. జిల్లా ఎస్పీకి సమస్యలను విన్నవించిన 40 మంది జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు.

**ఫోన్ ద్వారా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు**

పోలీస్ స్టేషన్ కు వచ్చే మరియు పోలీస్ స్టేషన్ కు కేటాయించిన ప్రతి ఒక్క ఫిర్యాదును కచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజా ఫిర్యాదుల రోజున నిర్వహించిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు, సమస్యలను విన్న జిల్లా ఎస్పీ త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించాలని ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా నలుమూలల నుండి దాదాపు 40 మంది ఫిర్యాదుదారులు వివిధ కారణాలతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదులను అందించడం జరిగింది. అందించిన ఫిర్యాదులలో ముఖ్యంగా పట్టణంలో వివిధ రకాల మోసాలు జరిగిన వాటిపై ఫిర్యాదులను అందించారు. మోసం జరిగిన వెంటనే సరైన దర్యాప్తును పూర్తి చేసి సంబంధిత వారిపై కేసులను నమోదు చేయాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్టలు శిఖర స్థాయికి చేరుతాయని ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం మరింత పెంపొందించబడుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల కూడా సమాన రీతిలో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప షాక్



**కొమురంభీం :** కాంగ్రెస్ పార్టీకి సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప షాకిచ్చాడు. కాంగ్రెస్ పార్టీతో కోనప్ప తెగతెంపులు చేసుకున్నారు. కాంగ్రెస్‌కు దూరంగానే ఉన్నానని.. దూరంగానే ఉంటానని, రాజీనామా చేయాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ? ఏ పార్టీ లోకైనా వెళ్తా కానీ.. కాంగ్రెస్‌లోకి మాత్రం పోనని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో చేరానని.. కానీ, కాంగ్రెస్ 16 నెలల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దేవుడు అని ఇదివరకే తాను చెప్పానని, ఆయనకు పాదాభివందనాలని కాంగ్రెస్ పార్టీలో చేరిన రోజే చెప్పానని కోనప్ప అన్నారు. తనను వ్యక్తిగతంగా దూషించిన వ్యక్తిని పార్టీలో తీసుకునేటప్పుడు చెప్పలేదనే బిఆర్ఎస్ నుంచి బయటికి వచ్చానని.. రాజకీయంగా బిఆర్ఎస్, కెసిఆర్ కుటుంబంతో తనకు ఎలాంటి విభేదాలు లేవని అన్నారు. తాను మళ్లీ బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్తాను కానీ కాంగ్రెస్ పార్టీలోకి మాత్రం వెళ్లను కోనప్ప చెప్పారు.

# పవన్ సినిమా ఆపే దమ్ము, ధైర్యం ఎవరికి లేదు

**హైదరాబాద్ :** థియేటర్ల బంద్ వ్యవహారం, పవన్ కల్యాణ్ లేఖ తదితర అంశాలపై ప్రముఖ నిర్మాత దిల్ రాజు సోమవారం మీడియాతో మాట్లాడారు. ‘ఏప్రిల్ 19న ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ కలిసి ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు వాళ్ళు మాకు పర్సంటేజ్ అయితే బాగుంటుంది ఇలా అయితే థియేటర్స్ నడపలేము అని మాట్లాడుకున్నారు. ఒక సంవత్సరంలో 150 సినిమాలు విడుదలయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానం లోనే ఆడుతున్నాయి. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ లేదా పర్సంటేజ్ బేసిస్ లో ఆడుతున్నాయి. ఇలా ఆడుతున్న సమయంలోనే కొన్ని ఇబ్బందులు వచ్చాయి. అప్పుడే ఏప్రిల్ 19న ఈస్ట్ గోదావరిలో ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్ మీటింగ్స్ లో పర్సంటేజ్ సిస్టం కోరుకున్నా రు. అది హైదరాబాదులో నిర్మాతలకు కమ్యూనికేట్ అయితే ఏప్రిల్ 26న గిల్డ్ మీటింగ్ జరిగింది. వాళ్లది వర్కౌట్ అవ్వకుండా అప్పుడు జూన్ ఫస్ట్ నుంచి థియేటర్స్ ఆపుతాము అని ఈస్ట్ గోదావరి థియేటర్స్ ఓనర్లు, డిస్ట్రిబ్యూటర్లు మధ్య జరిగిన సంఘటన ఇది. అప్పుడు నిర్మాతలం మేమందరం కలిసి ఎందుకు వాళ్లకు వర్క్ అవుట్ అవ్వడం లేదు. ఒక 6 మంత్స్ నుంచి వాళ్ళ స్టేట్మెంట్స్ అన్నీ తీసుకురమ్మని చెబుదాం. అలా వచ్చినప్పుడు ఎగ్జిబిటర్ల కష్టాలు తెలుస్తాయి. మేము అన్ని టెరిటరీల్లో ఉన్నాం. ఫస్ట్ వీక్ బాగా కలెక్షన్స్ వస్తే రెంట్ ఇస్తున్నాం. సెకండ్ వీక్ కలెక్షన్స్ తగ్గిపోగానే పర్సంటేజ్ ఇస్తున్నాము.. అది వాళ్లకు బాగా కష్టమైంది అది అందరికీ తెలుసు“దానికి సొల్యూషన్ రావట్లేదు.. చాలా రోజులుగా నిర్మాతలము కూడా దీనిమీద మాట్లాడుకుంటున్నాం. ఆ టైంలో ఎప్పుడు 26న గిల్డ్ మీటింగ్ జరిగింది.. అప్పటికి హరిహర వీరమల్లు సినిమా ఇంకా రిలీజ్ డేట్ కన్ఫర్మ్ కాలేదు. తెలంగాణ స్టేట్ మొత్తం 370 సింగిల్ స్క్రీన్స్ ఉంటాయి.. వాఎఅ, మా అసోసియేట్స్ అన్నీ కలిపి 30 థియేటర్స్ నా దగ్గర ఉన్నాయి. ఏషియన్ సునీల్, సురేష్ కంపెనీల్లో 90 థియేటర్లు ఉన్నాయి. మీడియా వాళ్లకు నేను క్లారిటీ ఇస్తున్నాను.. 370 సింగిల్ స్క్రీన్స్ లో మా దగ్గర ఉన్నవి కేవలం 120 మాత్రమే’.‘గేమ్ చేంజర్ సినిమా ఫస్ట్



డే పైరసీ వస్తే అది నిర్మాత చేశాడు అని ఒక నిర్మాత అన్నాడు.. మన ఇంట్లో మనిషిని మనం చంపుకోవాలని ఎవరైనా అనుకుంటారా.. అంత నీచంగా కొందరు మాట్లాడుతున్నారు. 30 ఏళ్ల నుంచి వాళ్లు మాతో వ్యాపారం చేస్తున్నారు.. ఎగ్జిబిటర్లతో మాకు ఎన్నో సంవత్సరాల అనుబంధం ఉంది. వాళ్లు అడిగినప్పుడు శిరీష్ గారు నా నోటీసులోకి తీసుకొచ్చారు.. లాస్ట్ ఇయర్ నేను ఛాంబర్ ప్రెసిడెంట్ ఉన్నప్పుడు ఎగ్జిబిటర్లకు ఏదైనా కష్టాలు ఉంటే గవర్నమెంట్ తో మాట్లాడుతాను అని చెప్పారు కాబట్టి ఈస్ట్ గోదావరిలో ఇలా అడుగుతున్నారు. ఎగ్జిబిటర్లకు ఏమైనా సమస్యలు ఉంటే అది ఛాంబర్ నోటీస్ కు తీసుకురమ్మనండి.‘థియేటర్లు మూసేయడాలు వద్దు నిర్మాతలు జాయింట్ మీటింగ్ పెట్టండి అనుకున్నాం.. మే 24న పెట్టాము.. ఈలోపలే విషయం డైవర్ట్ అయిపోయింది. కళ్యాణ్ గారి సినిమా మీదకు ఇది వెళ్లిపోయింది. కళ్యాణ్ గారి సినిమా ఆపే దమ్ము ధైర్యం ఎవరికీ లేదు. రాంగ్ కమ్యూనికేషన్ తో కళ్యాణ్ గారి సినిమా మీదికి తీసుకెళ్లారు.. మే 30న భైరవం.. జూన్ 5 కమల్ హాసన్ సినిమా ఉంది.. 12 కళ్యాణ్ గారి సినిమా.. 20 కుబేర.. జూలై 4 కింగ్డమ్ ఉంది ఏప్రిల్ మే థియేటర్లు చాలా వరకు మూతపడ్డాయి.. ఐపీఎల్ వల్ల, సరైన సినిమాలు లేక కీ సీజన్ పోయింది’ అని దిల్ రాజు చెప్పుకొచ్చారు

## తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ఎంట్రీ



**హైదరాబాద్ :** తెలంగాణలోకి రుతుపవనాలు ప్రవేశించాయి. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోని గద్వాల్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. వచ్చే 24 గంటల్లో హైదరాబాద్ నగరంతో సహా మధ్య తెలంగాణలోకి రుతుపవనాలు మరింత ముందుకు సాగుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. తెలంగాణలో తేలికపాటి నుండి ఒక మోస్తారు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. రాబోయే 3 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదు కానున్నాయి. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సిద్ధిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. గంటకు 30-40 కి. మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ఆడపిల్ల పుట్టిందని సంబరాలు

**మెదక్, :** బ్బాయి పుడితే అదేదో ప్రపంచాన్ని జయించినట్లుగా ఫీలవుతుంటారు. అమ్మాయి కంటే అబ్బాయికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. కానీ ఈ పరిస్థితి ఇప్పుడిప్పుడే మారుతుంది. ఆడపిల్ల పుడితే తమ ఇంటికి ప్రిన్సెస్ వచ్చిందనే భావించే మనుషులు తారసపడుతున్నారు. తాజాగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఆడబిడ్డను అలానే ట్రీట్ చేసింది ఓ కుటుంబం. ఇంటికి మహాలక్ష్మి లాంటి ఆడబిడ్డతో వచ్చిన దంపతులకు పూలు చల్లుతూ స్వాగతం పలికారు కుటుంబీకులు.వివరాల్లోకి వెళ్తే మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన కరుణాకర్, స్పందన దంపతులకు 27 రోజుల క్రితం ఆడపిల్ల పుట్టింది. ఇటీవల అమ్మమ్మగారి ఇంట్లో తొట్టెల కార్యక్రమం నిర్వహించారు. కాగా కరుణాకర్ నర్సాపూర్‌లోని తన నివాసానికి పుట్టిన పాపను తీసుకొస్తుండగా బంధుమిత్రులు, కుటుంబసభ్యులు అందరూ కలిసి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. తమ ఇంటికి సాక్షాత్తూ మహాలక్ష్మి వచ్చిందని సంబరపడ్డారు. ఆడపిల్ల పుట్టగానే భారం అనుకొని విసిరేసిన తల్లిదండ్రులను చూసాం, కడుపులో పెరుగుతుంది ఆడపిల్లని తెలుసుకొని అబార్షన్లు చేయించే తల్లిదండ్రులను చూసాం. కానీ ఆడపిల్ల పుట్టడంతో సంబరాలు జరుపుకుంటూ ఘనంగా స్వాగతించడం మాత్రం చాలా అరుదు. నిజంగా ఈ కుటుంబాన్ని అభినందిచాల్సిందే.

# యోగాంధ్ర క్యాంపెయిన్ లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి





: జిల్లా ప్రజలంతా యోగాని నిత్యం అభ్యసించాలి
: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
: తాడిపత్రిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర నిర్వహించిన యోగాంధ్ర- 2025 కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తదితరులు

**అంకుశం న్యూస్అనంతపురం, మే 26 :** యోగాంధ్ర క్యాంపెయిన్ లో రాష్ట్రంలో అనంతపురం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం తాడిపత్రి పట్టణంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర యోగాంధ్ర- 2025లో భాగంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. యోగా మాస్టర్ అందరి చేత యోగాసనాలు వేయించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో భాగంగా తాడిపత్రి పట్టణంలోని పురాతనమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు.మంచి ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరుస్ఫూర్తిగా తీసుకోవాలని, అందరూ ఆరోగ్యాన్ని బాగా ఉంచుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో అనంతపురం జిల్లాని అగ్రస్థానంలోనిలపాలని, నిరంతరం ప్రతి ఒక్కరూ యోగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలను జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన గుత్తి కోట, తాడిపత్రిలోని శ్రీ చింతల వెంకటరమణ దేవాలయం మరియు అనంతపురంలోని శిల్పారామంలో కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.తాడిపత్రిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తరువాత శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను, శ్రీరామచంద్రుడు మూర్తిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు జిల్లా కలెక్టర్ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల,



మున్సిపల్ వైస్ చైర్మన్స్ తలారి అరుణ, షేక్షావలి, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డిసి మల్లికార్జునుడు, డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డ్వామా పిడి సలీం భాష, ఎంపీడీవో ఫజిల్, ఈఓఆర్డీ వెంకటేష్, జనసేన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, వివేకానంద యోగ సెంటర్ గురువు వై.ఆంజనేయులు, యోగ సెంటర్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, యోగ గురువు డాక్టర్ శ్రీనివాసులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులను కట్టడి చేయండి..

- క్యాన్సర్ కంటే ప్రమాదంగా విద్యా వ్యాపారం విస్తరణ.
- ప్రజాప్రతినిధులారా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లండి.
- డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.

**అంకుశం న్యూస్ అనంతపురం మే 26:** రాష్ట్రంలో ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని వెంటనే ప్రభుత్వం ఫీజులు కట్టడి చేయాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు పోతుల నాగరాజు డిమాండ్ చేశారురాష్ట్రంలో విద్య ఒక వ్యాపారం అయ్యింది. విద్య ను వ్యాపారం చేస్తూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ను నాశనం చేస్తున్నారు, కానీ ఏమి పట్టనట్టు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. ఇంకా ఆ సంస్థల వ్యాపార ప్రచారం కోసం మంత్రులు, అధికారులు, పోటీ పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులను ఆసరా చేసుకొని రకరకాల కాన్సెప్ట్ ల పేరుతో పెద్ద ఎత్తున వ్యాపార ప్రకటనలు ఇస్తూ పిల్లల తల్లి తండ్రుల ను ఆర్థికంగా దివాళా తీయిస్తూ వీరు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. కానీ ఏ ఒక్కరూ ఇది తప్పు అని కానీ ఇంత పెద్ద ఎత్తున విద్య వ్యాపారం జరుగుతున్నా కూడా ప్రశ్నించే పరిస్థితి లేదు. అని నాగరాజు అన్నారు. ఒక వైపు ప్రభుత్వం అదీనంలో నడుస్తున్న విద్య సంస్థలను విధ్వంసం చేసి, పేద మధ్యతరగతి ప్రజల జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నారు. ఇలా ఇది ఒక కాన్సర్ కంటే ప్రమాదంగా విద్య వ్యాపారం విస్తరణ జరుగుతుంది. దీనికి అడ్డు కట్టా వేయాలి, అందుకే ప్రతి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న విద్యా సంస్థల దోపిడీ పైన వారు చేస్తున్న ప్రకటనల పైన, ఆ స్కూల్స్, కాలేజ్ లలో ఉన్న సౌకర్యాల పట్ల, వారు నియమించిన టీచర్ల అర్హత పైన దృష్టి సారించి, ఫీజుల కట్టడి కి అసెంబ్లీ లో చట్టం చేసుకొని ప్రజలను ఈ ఫీజుల నుంచి విముక్తి చేయాలని రిజర్వేషన్ల




పరిరక్షణ సమితి (RPS ) వ్యవస్థాపకులు. డా.పోతుల నాగరాజు రాష్ట్రములోని అన్ని పార్టీ ల ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు

## జడ్జి నోట్ల కట్టల వ్యవహారం.. ఆ లేఖలో వివరాలను బహిర్గతం చేయలేం

**న్యూఢిల్లీ:** ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ 'నోట్ల కట్టల' వ్యవహారంలో ఇవాళ కీలక మలుపు చోటు చేసుకుంది. కోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ రూపొందించిన నివేదికను బహిర్గతం చేయడం కుదరదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ వర్మ ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న టైంలో ఆయన అధికారిక బంగ్లాలో అగ్నిప్రమాదం చోటు చేసుకోగా.. మంటలర్పిన ఫైర్, పోలీస్ పోలీస్ సిబ్బందికి కాలిన నోట్ల కట్టలు కనిపించడం, ఆ వ్యవహారం బయటకు పొక్కడం సంచలనంగా మారింది. ఈ వ్యవహారంపై కోర్టు నియమించిన కమిటీ విచారణ జరిపి నివేదికను అందజేసింది కూడా. అయితే.. అందులో విషయాలను బహిర్గతం చేయాలంటూ ఆర్టీఐ వ్యవస్థ ద్వారా న్యాయస్థాన సమాచార అధికారికి దరఖాస్తు అందింది. అయితే సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఈ దరఖాస్తును తిరస్కరిస్తూ.. ఆర్టీఐ యాక్ట్‌లోని సెక్షన్ 8(1)(%వ%) కింద సమాచారం అందించలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో 2019 సంచలన తీర్పును న్యాయస్థానం ప్రస్తావించింది. సుభాష్ చంద్ర అగర్వాల్ కేసులో.. రాజ్యాంగ పరిధిలో గోప్యత హక్కు, సమాచార హక్కు ఈ రెండింటి సమతుల్యత అవసరమని కోర్టు వ్యాఖ్యానించింది. మార్చి 14వ తేదీన జడ్జి ఊళ్లో లేని టైంలో బంగ్లాలో ఫైర్ యాక్సిడెంట్ చోటు చేసుకుని కాలిన నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ వ్యవహారంలో ఆరోపణలు రావడంతో ఆయన్ని అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. అయితే అలహాబాద్ బార్ అసోషియేషన్ నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో.. బదిలీ చేసినప్పటికీ విధులేవీ ఆయనకు అప్పగించలేదు.

## చెస్ క్రీడాకారుడు శౌర్యను అభినందించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ నగరానికి చెందిన చెస్ క్రీడాకారుడు కొండ్రు శౌర్య చెస్ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించి నగరానికి, రాష్ట్రానికి మరింతగా మంచిపేరు తీసుకురావాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. సోమవారం ఉదయం పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో కరెన్సీనగర్‌కు చెందిన చెస్ క్రీడాకారుడు కొండ్రు శౌర్యను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభినందించారు. శౌర్యకు చెస్ లో శిక్షణిచ్చిన ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీకి చెందిన వి.ఆర్.బొబ్బాను కూడ ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదిన పల్నాడులో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండర్-11 బాలుర చెస్ టోర్నమెంట్‌లో కొండ్రు శౌర్య బంగారు పతకం గెలుచుకోవడం అభినందనీయమన్నారు. ఈ పోటిల్లో 7 ఆటల్లో 6.1.2 పాయింట్లను శౌర్య సాధించారని చెప్పారు. ఆగస్టు 2 నుంచి 8వ తేది వరకు మహారాష్ట్రలో జరుగునున్న అండర్%-%11 నేషనల్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో శౌర్య మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించనున్నాడని, ఈ పోటిల్లో కూడా శౌర్య మంచి ప్రతిభ చూపి, పతకాలు సాధించి మన రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆకాంక్షించారు. క్రీడారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ గుర్తుచేశారు. శౌర్య కోచ్ అయిన వి.ఆర్.బొబ్బా, రచన బొబ్బాలతో పాటుగా శౌర్య తల్లిదండ్రులు పూర్ణచంద్రరావు, పావని ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌ను కలిసినవారిలో ఉన్నారు.

## టీటీడీ ట్రస్ట్ లకు రూ 11 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల మే 26:** క్యాంప్ కార్యాలయంలో చైర్మన్ బీఆర్ నాయుడుని కలిసి విరాళం అందజేసిన దాతలు అమెరికా టెక్సాస్ కు చెందిన వేదాల రంగనాథ్, కృష్ణకుమారి దంపతులు ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ 10 లక్షలు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కు రూ 1 లక్ష విరాళం అందజేసిన దాత

## కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపు రాజకీయాలు

- మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్ దారుణం
- అక్రమ కేసులకు భయపడం.. న్యాయ పోరాటం చేస్తాం
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అంకుశం న్యూస్ అనంతపురం, మే 26 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయాలు ఎక్కువయ్యాయని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్‌పై ఆయన స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతున్నారని, అందులో భాగంగానే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చేశారన్నారు. అధికారం ఉందని అక్రమ కేసులు పెడుతూ పాలనను గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పట్టించుకోకుండా, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారులందరినీ అరెస్ట్ చేస్తున్నారు. అక్రమ కేసులకు ఎవరూ భయపడేది లేదని, రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. అక్రమ అరెస్టులు, కేసులపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## ఎస్.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



**అంకు శం న్యూస్ నంద్యాల మే 26:** . క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు . ఈ సందర్భంగా 28 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మరియు మాజీ కౌన్సిలర్ కృపాకర్ , 33 వ వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ ఆధ్వర్యంలో ఫారుక్ యువసేన సభ్యులు స్థానిక ఎస్పీజీ గ్రౌండ్ నందు ఎస్.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ క్రీడాల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేసినందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గెలుపు ఓటములు సహజమని ఎవరు గెలిచినా ఎవరు ఓడిన అదేరపడకుండా మరల గెలవడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్ , మధు , సాయి , ప్రవీణ్ , 15 వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ , జార్జ్ , శరత్ , రంజిత్ , మాభాష , మున్నా , బేగ్ , ఇమాన్యుల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వైద్యం ప్రోత్సాహానికి ధర్మవరం లో తొలి అడుగు.

సత్యకుమార్ యాదవ్ మార్గదర్శనంలో ధర్మవరం కు హెర్బల్ హబ్.
ధర్మవరం పట్టణానికి ప్రత్యేక హెర్బల్ పార్క్ - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 26 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి సహకారంతో ధర్మవరం పట్టణంలో నూతనంగా ఒక ప్రత్యేక హెర్బల్ పార్క్ (ఔషధ మొక్కల ఉద్యానవనం) ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గారు వెల్లడించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు, ఈ ప్రాజెక్టు స్థలాన్ని గుర్తించేందుకు ఏపీ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డ్ సీఈఓ చంద్రశేఖర్, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీమతి అమరేశ్వరి, ఎమ్మార్వో నటరాజ్, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ గార్లతో కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంచార్జ్ హరీష్ బాబు గారు రాంనగర్, ఎంజీ నగర్ ప్రాంతాల్లో స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ, ఇది మా నాయకుడు మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ గారి దూరదృష్టి ఫలితం. ఈ హెర్బల్ పార్క్‌లో 58 రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించబడింది. ప్రజలకు ఆరోగ్యసాధన, ప్రకృతితో సమీపత ఉండే అవకాశాన్ని కల్పించడంతో పాటు, ఆయుర్వేద వైద్యానికి అవసరమయ్యే మూలికల పెంపకానికి ఇది కేంద్ర బిందువుగా కేంద్ర బిందువుగా నిలవనున్నదని పేర్కొన్నారు. ధర్మవరం ప్రజల ఆరోగ్య అభివృద్ధికి, ప్రకృతి సంపదను పరిరక్షించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది అని హరీష్ బాబు తెలిపారు. అలాగే స్థల పరిశీలన ముందుగా ఏపీ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డ్ సీఈఓ చంద్రశేఖర్ గారు, ధర్మవరం పట్టణంలో ఇటీవల ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభమైన బటర్ఫ్లై పార్క్ ను సందర్శించి మెచ్చుకున్నారు. ఆ పార్క్ వద్ద ఆగి ఫోటో దిగుతూ, ఇది కూడా ధర్మవరం నగరంలో జరుగుతున్న ఆరోగ్యపరమైన ప్రకృతి ప్రాజెక్టులలో ఒక ముఖ్యమైన అడుగు అని అభిప్రాయపడ్డారు.

# జీర్ణవ్యవస్థ ఎలా పని చేస్తుంది?



మన శరీరంలో జీర్ణ వ్యవస్థ ఎంతో కీలకమైన భాగం. మనం తినే ఆహారాన్ని శక్తిగా, పోషకాలుగా మార్చే పని ఇది చేస్తుంది. నోటి నుండి మలద్వారం వరకు ఉండే ఈ వ్యవస్థలో అనేక భాగాలు సమన్వయంగా పని చేస్తాయి. జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేయడం ఆరోగ్యానికి చాలా అవసరం. మన శరీరంలోని అనేక కీలక వ్యవస్థలలో జీర్ణ వ్యవస్థ చాలా ముఖ్యమైనది. మనం తిన్న ఆహారాన్ని శరీరానికి కావాల్సిన శక్తిగా, పోషకాలుగా మార్చే ముఖ్యమైన పనిని ఇది చేస్తుంది. నోటి నుండి మలద్వారం వరకు ఉండే ఈ పొడవైన మార్గాన్ని జీర్ణవ్యవస్థ అంటారు. దీని పొడవు సుమారు 9 మీటర్లు ఉంటుంది. జీర్ణవ్యవస్థలో ముఖ్యంగా నోరు, గొంతు, ఫుడ్ పైప్, జీర్ణాశయం, చిన్న ప్రేగులు, పెద్ద ప్రేగులు, మలాశయం, మలద్వారం వంటి భాగాలు ఉంటాయి. ఈ భాగాలన్నీ కలిపి శరీరానికి అవసరమైన పోషకాలను గ్రహించే పనిని చేస్తాయి. మనం ఆహారాన్ని నోటిలో వేసుకున్నప్పుడు అది లాలాజలంతో కలుస్తుంది. నమలడం వల్ల ఆహారం చిన్న ముక్కలుగా మారుతుంది. లాలాజలం పిండి పదార్థాలను (కార్బోహైడ్రేట్స్) జీర్ణం చేయడం ప్రారంభిస్తుంది. సరిగ్గా నమలకుండా మింగితే జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది.జీర్ణాశయానికి సంకోచించి, వ్యాకోచించే గుణాలు ఉంటాయి. అంటే అది ముడుచుకుంటుంది, సాగుతుంది. దీని లోపలి గోడలు ముడతలుగా ఉండి మ్యూకస్ అనే పొరతో కప్పబడి ఉంటాయి. ఇది ఆమ్లాల ప్రభావం నుండి పొట్ట గోడను కాపాడుతుంది. ఆహారం పొట్టలో కదులుతూ మరింత మెత్తగా మారుతుంది.ఆహారాన్ని విడగొట్టడానికి జీర్ణాశయం హైడ్రోక్లోరిక్ యాసిడ్ అనే ఆమ్లాన్ని విడుదల చేస్తుంది. ఇది పెప్సిన్ అనే ఎంజైమ్ ను పని చేసేలా చేసి మాంసకృత్తులను (ప్రొటీన్స్) చిన్న అణువులుగా విడగొడుతుంది. అలాగే పిండి పదార్థాలు, కొవ్వులు కూడా ఇతర ఎంజైమ్ ల సహాయంతో చిన్న ముక్కలుగా మారుతాయి.ఈ రసాయన చర్యలు జరగడానికి జీర్ణాశయంలో కోట్లాది సూక్ష్మ గ్రంధులు ఉంటాయి. ఇవి అవసరమైన ఆమ్లాలు, ఎంజైమ్ లను ఉత్పత్తి చేస్తూ జీర్ణక్రియను వేగవంతం చేస్తాయి. వీటి వల్లే మనకు ఆకలి అనిపించడం, ఆహారం సరిగ్గా జీర్ణం కావడం జరుగుతుంది.చివరగా చిన్న ప్రేగులు, పెద్ద ప్రేగులు ఆహారంలోని పోషకాలను గ్రహించి వాటిని రక్తంలోకి పంపిస్తాయి. మిగిలిన వ్యర్థ పదార్థాలు మలాశయం ద్వారా మల రూపంలో శరీరం నుండి బయటికి పంపబడుతాయి. జీర్ణవ్యవస్థ మన శరీర ఆరోగ్యానికి చాలా కీలకం. ఇది సరిగ్గా పని చేస్తేనే మనకు శక్తి, ఆరోగ్యం, ఉత్సాహం ఉంటాయి. కాబట్టి ఆహారాన్ని బాగా నమలడం, తక్కువగా తినడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటివి జీర్ణవ్యవస్థకు మేలు చేస్తాయి.

# ఇవి తింటే అంతే సంగతులు!



శరీర బరువు తగ్గించుకోవాలంటే సరైన ఆహారం తీసుకోవడం చాలా చాలా అవసరం. కొన్ని రకాల ఆహార పదార్థాలు శరీరంలో కొవ్వును పెంచుతాయి అంటున్నారు వైద్య నిపుణులు. కాబట్టి అలాంటి వాటిని తగ్గించి ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంచుకోవడం ముఖ్యం. ఎక్కువ నూనెతో చేసిన వంటల్లో కొవ్వు, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎక్కువగా తింటే బరువు పెరుగుతారు. నూనెలో వేయించినవి, జంక్ ఫుడ్స్ తినడం తగ్గించాలి. బదులుగా ఆవిరిపై ఉడికించినవి లేదా గ్రిల్ చేసిన ఆహారాలు ఆరోగ్యానికి మంచివి. కేకులు, కుకీలు వంటి వాటిలో చక్కెర చాలా ఎక్కువగా ఉంటుంది. వీటిని తరచుగా తింటే శరీరంలో ఎక్కువ శక్తి పేరుకుపోయి కొవ్వుగా మారి బరువు పెరుగుతారు. ఇలాంటి తీపి పదార్థాలను తక్కువగా తీసుకోవాలి. సోడా, కృత్రిమంగా తీపి కలిపిన డ్రింక్ లు ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. వీటిలో క్యాలరీలు, చక్కెర ఎక్కువగా ఉంటాయి. రోజూ వీటిని తాగితే బరువు పెరిగే ప్రమాదం పెరుగుతుంది. బదులుగా నీరు లేదా ఇంట్లో తయారు చేసిన పండ్ల రసాలు తాగడం మంచిది. ఐస్ క్రీమ్ లో చక్కెర, కొవ్వు ఎక్కువగా ఉంటాయి. ఎక్కువగా తింటే శరీరంలో క్యాలరీలు పెరిగి బరువు పెరుగుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఐస్ క్రీమ్ తినడం తగ్గించాలి లేదా తక్కువ కొవ్వు ఉన్న యోగర్ట్ లాంటివి ఎంచుకోవాలి. చీజ్ లో సోడియం, కొవ్వు ఎక్కువగా ఉంటాయి. దీన్ని ఎక్కువగా తినడం మానుకోవాలి. ఎక్కువ చీజ్ తింటే గుండె సమస్యలు, రక్తపోటు వచ్చే అవకాశం ఉంది. దీనికి బదులుగా తక్కువ కొవ్వు ఉన్న ఆహారాలను తీసుకోవడం మంచిది.ఫ్రెంచ్ ఫ్రైస్‌లో నూనె, ఉప్పు, పిండి పదార్థాలు (కార్బ్స్) ఎక్కువగా ఉంటాయి. ఇవి తింటే కొవ్వు శరీరంలో ఎక్కువగా పేరుకుపోయి బరువు పెరిగే ప్రమాదం ఉంది. బదులుగా బేక్ చేసిన లేదా ఆవిరిపై ఉడికించిన బంగాళాదుంప వంటకాలు ఆరోగ్యానికి మంచివి. వివిధ రకాల పండ్ల రసాలు.. ముఖ్యంగా దుకాణాల్లో దొరికేవి ఎక్కువ చక్కెరతో ఉండి బరువు పెరగడానికి కారణమవుతాయి. ఇంట్లోనే తాజా పండ్ల నుంచి రసం తీసుకుని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. బరువు తగ్గాలంటే కేవలం తక్కువ తినడమే కాదు.. సరైన ఆహారాన్ని ఎంచుకోవడం కూడా చాలా అవసరం. ఎక్కువ నూనె, చక్కెర, ఉప్పు ఉన్న ఆహారాలను దూరం పెట్టి.. శరీరానికి కావాల్సిన పోషకాలను అందించే ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. అలాగే రోజూ వ్యాయామం చేయడం కూడా బరువు తగ్గడంలో చాలా సహాయపడుతుంది.

# వెల్లుల్లిని వీటితో కలిపి అస్సలు తినకండి

వెల్లుల్లిని ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. వెల్లుల్లి తినడం ద్వారా అనేక రకాల వ్యాధులు నయమవుతాయి. కానీ వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి అస్సలు తినకూడదు. వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని.. ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లిని ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. వెల్లుల్లి తినడం ద్వారా అనేక రకాల వ్యాధులు నయమవుతాయి. కానీ వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి అస్సలు తినకూడదు. వెల్లుల్లిని కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమని.. ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి వెల్లుల్లిని పోషకాల నిధిగా పిలుస్తారు.. ఇది చాలా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తూ.. ఆరోగ్యాన్ని పలు సమస్యల నుంచి కాపాడుతుంది. అంతేకాకుండా.. ఖాళీ కడుపుతో వెల్లుల్లి నమిలి తినడం వల్ల అపారమైన ప్రయోజనాలు లభిస్తాయని పేర్కొంటున్నారు. అయితే.. వెల్లుల్లిని ఏ పదార్థాలతో కలిపి తినకూడదు.. నిపుణులు ఏం చెబుతున్నారు..? అనే వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం..

**రక్తాన్ని పలుచబరిచే మందులు:** వైద్య నిపుణుల ప్రకారం.. మీరు రక్తం పలుచబడే మందులు తీసుకుంటుంటే, వెల్లుల్లి తినకూడదు. ఎందుకంటే వెల్లుల్లి మరియు మందులు తీసుకోవడం వల్ల సమస్య పెరుగుతుంది. మద్యంతో తీసుకోకూడదు: వెల్లుల్లిని ఆల్కహాల్ తీసుకునే ముందు లేదా తర్వాత అస్సలు తినకూడదు. వెల్లుల్లి తినడం వల్ల కాలేయంపై చెడు ప్రభావం పడుతుంది. వెల్లుల్లి – ఆల్కహాల్‌లో ఉండే సమ్మేళనాలు కాలేయం, జీర్ణక్రియను దెబ్బతీస్తాయి. వెల్లుల్లి, ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, మంట, యాసిడ్ రిఫ్లక్స్ వస్తాయి. గ్రీన్ టీ తో వెల్లుల్లిని తీసుకోకూడదు: వెల్లుల్లిని గ్రీన్ టీ



తాగడానికి ముందు లేదా తర్వాత కొంతసేపటి వరకు తినకూడదు. గ్రీన్ టీ – వెల్లుల్లి రెండూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి కానీ వాటిని కలిపి తినడం వల్ల మీకు హాని కలుగుతుంది. గ్రీన్ టీలో కెఫిన్ ఉంటుంది. కాబట్టి వెల్లుల్లి తినడం వల్ల కడుపు మంట, ఆమ్లత్వానికి దారి తీస్తుంది..

# యాలకులు నోట్లో వేసుకుంటే..?



యాలకులు వంటకు మంచి రుచి, సువాసనను పెంచుతాయి. అంతేకాదు.. ఆరోగ్యానికి మేలు చేసే మసాలా దినుసుల్లో యాలకులు అతి ముఖ్యమైనవి అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. అంతేకాదు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి. ఎన్నో పోషకాలతో నిండి వున్న ఈ యాలకులను ప్రతిరోజూ రాత్రి రెండు నోట్లో వేసుకున్నారంటే.. ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు.

యాలకుల్లో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. పచ్చి యాలకులలో కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. యాలకులు నోటి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. నోటి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నవారు కూడా రోజు రెండు యాలకులు తింటే నోటి దుర్వాసన నుంచి ఉపశమనం కలిగిస్తుందని చెబుతున్నారు. రాత్రి సమయంలో నిద్ర సరిగ్గా రాకపోయినా, నిద్రలేమి సమస్యలున్నా.. పచ్చి యాలకులు తినడం మంచిదని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. రాత్రి పడుకునే ముందు రెండు యాలకులను బాగా నమిలి తినేసి గోరువెచ్చని నీటిని తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయని అంటున్నారు. అంతేకాదు.. బరువు తగ్గడానికి కూడా యాలకులు ఎంతగానో సహాయపడతాయంటున్నారు.. రాత్రి పడుకునే ముందు పచ్చి యాలకులు తింటే శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించడం సులభం అవుతుంది. యాలకుల్లో ఉండే పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్, కాల్షియం బరువును నియంత్రించడంలో సహాయపడుతాయి. యాలకులు తినటం జీవక్రియను పెంచుతుంది. మానసిక ఒత్తిడిని నియంత్రించటంతో పాటు మూత్రపిండాల్లో రాళ్ళను కరిగిస్తాయి. ఉదర సంబంధిత వ్యాధుల నివారణకు యాలకులు చక్కని పరిష్కారంగా పనిచేస్తుంది. యాలకులతో ఒత్తిడి తగ్గుతుంది. మెదడులో సెరోటోనిన్ స్థాయిలను పెంచడం ద్వారా ఇది పనిచేస్తుంది. యాలకులలో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది మిమ్మల్ని తక్కువ తినేలా చేస్తుంది..ఫలితంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.యాలకుల్లో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి.. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. యాలకులలో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది మిమ్మల్ని తక్కువ తినేలా చేస్తుంది..ఫలితంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

# ఉల్లి ఆకులలోని ఆరోగ్య రహస్యం!

ఉల్లి ఆకులను క్రమంగా తీసుకోవటం వల్ల చర్మాన్ని బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ నుండి కాపాడుతాయి. జిడ్డు సమస్య కూడా తగ్గుతుంది. సెబమ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అధిక యూరిక్ యాసిడ్ ఇటీవలి కాలంలో ఒక సాధారణ పరిస్థితి. కొన్నిసార్లు అది పెరిగితే ఇంటి నివారణలు లేదా చికిత్స అవసరం కావచ్చు. ఆకు కూరలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఈ విషయం మనందరికీ తెలిసిందే. అలాంటి ఆకు కూరల్లో ఉల్లి ఆకు కూడా ఒకటి. అవును ఉల్లిపాయలే కాదు ఉల్లి ఆకులను కూడా ఆహారంగా తీసుకోవచ్చు. వీటితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఉల్లి ఆకుల్లో ఫినోలిక్ ఆమ్లాలు, ఫ్లేవనాయిడ్లు, సల్ఫర్ వంటి సమ్మేళనాలు కనిపిస్తాయి. ఇవి మీ చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడతాయని స్పష్టం చేశారు. ఉల్లి ఆకుల్లో విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. వీటిలోని పోషకాలు మరింత యవ్వనంగా కనిపించడానికి దోహదం చేస్తాయి. ఉల్లి ఆకులకు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. వీటిలోని సల్ఫర్ సమ్మేళనాలు చర్మానికి ఉపశమనం కలిగించటం లేదా చికాకును తగ్గించడంలో సహాయపడుతాయి. ఉల్లి ఆకులను క్రమంగా తీసుకుంటే మొటిమలు, తామర, సోరియాసిస్‌తో వంటి సమస్యలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. ఉల్లిపాయలు చర్మంలో తేమను పెంచడంలో సహాయపడ తాయి. పొడిబారడాన్ని తగ్గించడానికి తోడ్పడుతాయి. ఉల్లి ఆకులను క్రమంగా తీసుకోవటం వల్ల చర్మాన్ని బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ నుండి కాపాడుతాయి. జిడ్డు సమస్య కూడా తగ్గుతుంది. సెబమ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అధిక యూరిక్ యాసిడ్



ఇటీవలి కాలంలో ఒక సాధారణ పరిస్థితి. కొన్నిసార్లు అది పెరిగితే ఇంటి నివారణలు లేదా చికిత్స అవసరం కావచ్చు.

## బిజినెస్

# 4వ ఆర్థిక శక్తిగా భారత్

### నిన్న యాపిల్.. నేడు శామ్‌సంగ్




భారత్‌లో తయారైన ఐఫోన్లను అమెరికాలో ఎక్కడ విక్రయించినా ఇరవై ఐదు శాతం సుంకం విధిస్తానని యాపిల్ కంపెనీని హెచ్చరించిన కొన్ని గంటలకే దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శామ్‌సంగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. శామ్‌సంగ్ సహా అమెరికా వెలుపల తయారయ్యే ఏ కంపెనీ ఫోన్ అయినా వాటికి టారిఫ్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఓవల్ కార్యాలయం వెలుపల ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ 'మరిన్ని కంపెనీలూ సుంకాలు చెల్లించాల్సిందే. అది శామ్‌సంగ్ కావచ్చు. ఐఫోన్‌ను ఉత్పత్తి చేసే మరో కంపెనీ కావచ్చు. ఆ కంపెనీలు తమ ఫోన్లను ఇక్కడ తయారు చేస్తే సుంకం ఉండదు' అని చెప్పారు. యాపిల్ సీఈఓ టిమ్ కుక్‌కు సుంకాల విషయాన్ని గతంలోనే చెప్పానని ట్రంప్ అంతకుముందు అన్నారు. 'అమెరికాలో విక్రయించే మీ ఐఫోన్లు ఇక్కడే తయారు కావాలని, అంతే కానీ భారత్‌లోనో మరో చోటో తయారైతే సుంకాలు విధించక తప్పదని చాలాకాలం క్రితమే ఆయనకు తెలిపాను. ఒకవేళ వేరే దేశంలో ఐఫోన్‌ను తయారు చేస్తే యాపిల్ కంపెనీ కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుంది' అని అన్నారు. యాపిల్ కంపెనీ భారత్‌కు వెళ్లి అక్కడ ప్లాంట్లు నిర్మిస్తే తనకేమీ అభ్యంతరం లేదని, అయితే అది టారిఫ్ లేకుండా అమెరికాలో తన ఉత్పత్తులను అమ్మలేదని ఓవల్ కార్యాలయం వద్ద ట్రంప్ స్పష్టం చేశారు. 'ప్లాంట్లు నిర్మించడానికి భారత్ వెళతానని టిమ్ చెప్పారు. ఆయన భారత్ వెళితే ఓకే. కానీ మీరు టారిఫ్ లేకుండా ఇక్కడ ఐఫోన్లను అమ్మలేరు' అని ట్రంప్ అన్నారు.

### ఆపిల్ ట్రంప్ బెదిరింపులకు తలొగ్గుతుందా?



భారతదేశంలో లేదా అమెరికా కాకుండా మరే ఇతర దేశంలో ఐఫోన్‌లను తయారు చేస్తే కనీసం 25 శాతం సుంకాలు చెల్లించాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం ఐఫోన్ తయారీదారు ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌ను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఇంతలో చైనా-అమెరికా మధ్య సుంకాల యుద్ధం ప్రారంభమైన తర్వాత కంపెనీ తన ఉత్పత్తి కేంద్రాన్ని చైనా నుండి భారతదేశానికి మార్చడానికి పూర్తి సన్నాహాలు చేసింది. ఇప్పుడు మరో ప్రశ్న తలెత్తుతుంది. ట్రంప్ బెదిరింపులకు కుక్ తలొగ్గుతాడా? అని. కొన్ని వర్గాలను ఉటంకిస్తూ, ఆపిల్ వంటి ప్రధాన సాంకేతిక సంస్థ భారతదేశంలో తన తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదని కేంద్ర ప్రభుత్వం ఆశావాదంతో ఉందని జబీసీ-టీవీ18 నివేదించింది. ఇందులో కంపెనీ రాజకీయ ఒత్తిడి కంటే దాని లాభాలకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుంది. భారతదేశంలో ఐఫోన్‌లను తయారు చేయడం వల్ల తక్కువ ఖర్చులు, ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు, మెరుగైన సరఫరా మొదలైన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ప్రయోజనాలకు కంపెనీ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ట్రంప్ ఒత్తిడి ఉన్నప్పటికీ ఆపిల్ లాభాల మార్జిన్లను పరిశీలిస్తుందని తాను విశ్వసిస్తున్నానని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ప్రస్తుతం, ఆపిల్ యునైటెడ్ స్టేట్స్‌లో స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేయడం లేదు. చాలా ఐఫోన్‌లు చైనాలో తయారవుతున్నాయి. అయితే భారతదేశం ఇప్పుడు ఆపిల్ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 15 శాతం వాటాను కలిగి ఉంది. ఇది సంవత్సరానికి దాదాపు 40 మిలియన్ యూనిట్లు. మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ తన ఐఫోన్‌లలో 60 శాతానికి పైగా భారతదేశంలో తయారు చేసింది. దీని ఉత్పత్తి విలువ ౨22 బిలియన్లు అని అంచనా.

భారతదేశం ఇప్పుడు 4వ అతి పెద్ద ఆర్థి క శక్తివంత దేశంగా అవతరించిందని నీతి ఆయో గ్ కార్యనిర్వాహణాధికారి (సిఇఒ) బివిఆర్ సుబ్రమణ్యం తెలిపారు. ఈ కీలక మైలురాయి సాధన దిశలో మనం జపాన్‌ను వెనకకు నెట్టివేశామని వివరించారు. ఇది మనకు మనం చెప్పుకునే ప్రగ తి కాదని, ఐఎంఎఫ్ ఇతర అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు వెలువరించిన తాజా గణాంకాల, నివేదికల క్రమంలో వెలుగులోకి వచ్చిన సత్యం అని వివరించారు. తాను ఈ ప్రగతి పథం గురించి వివరిస్తున్న దశలో మన ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్ల స్థాయిలో బలోపేతంగా ఉందని తెలిపారు. ఇది మన నాలుగవ స్థానాన్ని నిర్ధారించింది. ఇం తటితో ఆగిపోకుండా మనకు అన్ని రకాలుగా భౌ గోళిక రాజకీయ, ఆర్థిక అనుకూల పరిస్థితులు పలు విధాలుగా ఊతం ఇస్తున్నాయని సిఇఒ చెప్పారు. అమెరికా, చైనా, జర్మనీ తరువాతి స్థానం మనదే అని, ఈ ప్రగతి పథం వేగం మరింత ఇనుమడిస్తే ఇక మనం వచ్చే రెండేళ్లలోనే మూడవ ఆర్థిక శక్తివంత దేశంగా నిలుస్తామని తెలిపారు. గత ఏడాది చివరి వరకూ ఇండియా జపాన్ కన్నా వెనుక ఉండి, ఐదవ ఆర్థిక శక్తిగా జాబితాలో ఉం ది. అయితే జపాన్‌ను మనం తోసిరాజన్నామని తెలిపారు. ఎప్రిల్‌లో ఐఎంఎఫ్, వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ సంస్థల నివేదిక వెలువడింది. ఇందులో ఇండియా నాలుగవ ఆర్థిక శక్తి కానుందని తెలిపారని గుర్తు చేశారు. దేశ జిడిపి ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో 4.187 బిలియన్ డాలర్లు దాటుతుంది. ఇది జపాన్ ఆర్థిక శక్తిని దాటేయడం కిం దికి తీసుకోవచ్చు. ఇక తలసరి ఆదాయం క్రమంలో భారతదేశ వివరాలు ఐఎంఎఫ్ డేటా ప్రకారం చూస్తే ఏడాదిలో రెండింతలు అయింది. పలు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విశ్వసనీయ



ప్రతిష్టాత్మక నివేదికలలో కూడా భారత్ అజేయ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న వైనం స్పష్టం అవుతోందని సిఇఒ తెలిపారు. ఐఎంఎఫ్ తమ ప్రపంచ ఆర్థిక .పరిస్థితి నివేదికలో భారతదేశ ఆర్థిక రంగం 2025 26 ఆర్థిక సంవత్సరంలో 6.2 శాతం ఎదుగుదల ఉంటుందని విశ్లేషించింది. నిర్ణీత ఆరున్నర శాతంతో పోలిస్తే కొద్దిగా మందగమనం ఉంటున్నప్పటికీ పరిస్థితి ద్విగుణీకృత రీతిలో ఉందని తెలిపారని సిఇఒ చెప్పారు. ఈ విషయాలన్నింటిని సిఇఒ ఇటీవలి నీతి ఆయోగ్ భేటీలో పమర్పించిన వికసిత్ రాజ్య వికసిత్ భారత్ ఏ2047 నివేదికలో తెలిపారు. ఇంతకు ముందటి వరకూ బలహీన స్థాయి ఐదవ ఆర్థిక శక్తిగా మన దేశందశాబ్ద కాలంలో బలీయ ఆర్థిక శక్తివంత దేశంగా ఎదిగింది. ఇది ఇప్పుడు నాలుగో అతి పెద్ద ఆర్థిక శక్తిగా మారడం తిరుగులేని విజయం అని నీతి ఆయోగ్ నిర్వాహక అధికారి వివరించారు. ఇక భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్ణీత 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుని తీరుతుందని వివరించారు.

## ఇండియన్ స్టారప్‌తో జతకట్టిన యమహా..

యమహా కంపెనీ త్వరలో రివర్ ఇండి ఆధారంగా సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. రాబోయే యమహా ఈవీకు ఆర్‌వై 01 అనే కోడే నేమ్ కూడా ఉంది. రివర్ ఇండి ఈవీ స్కూటర్ మాదిరిగానే బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ, పవర్ ట్రెయిన్‌ను ఉపయోగిస్తుందని పలు నివేదికల ద్వారా స్పష్టమైంది. జపాన్‌కు చెందిన యమహా మోటార్ కంపెనీ ఫిబ్రవరి 2024లో రివర్ ఇండి కంపెనీ సుమారు 40 మిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టింది. రివర్ ఇండీ భాగస్వామ్యంతో కొత్త యమహా ఆర్‌వై01 ఎలక్ట్రిక్ స్కూటర్ ఈ పండుగ సీజన్‌తో ఉత్పత్తి ప్రారంభించి ఈ సంవత్సరం చివరి నాటికి లాంచ్ అవుతుందని భావిస్తున్నారు.ఈ కొత్త ఈవీ భారతదేశం, అమెరికా, యూరప్లోని యమహా గ్లోబల్ ఇంజనీరింగ్ బృందాలు అభివృద్ధి చేస్తున్నాయి. యమహా డిజైన్ మరియు బ్రాండ్ ఎథోస్‌తో వచ్చే ఈ స్కూటర్ లాంచ్ అయినా ఇంజనీరింగ్, టెస్టింగ్, పరిశోధన, అభివృద్ధి, అన్నీ రివర్ కంపెనీ ద్వారా నిర్వహిస్తారు. డిజైన్ ఫైనల్ అయిన తర్వాత యమహా ఆర్‌వై ఈవీ స్కూటర్‌ను బెంగళూరులోని రివర్ కంపెనీ తయారు చేస్తుంది. ఇక్కడి నుంచే ఈ స్కూటర్ ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి చేస్తారు. దీని వల్ల దేశంలో ఉత్పత్తి పరిమాణం పెరుగడంతో ఖర్చులు నియంత్రణలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. యమహా వంటి గ్లోబల్ కంపెనీ పవర్ ట్రెయిన్, ఇంజనీరింగ్, బ్యాటరీ ఇంటిగ్రేషన్, టెస్టింగ్తో కూడిన భారతీయ ఎలక్ట్రిక్ వాహన స్టార్టప్‌ను విశ్వసించడం శుభపరిణామమని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల కోసం పెరుగుతున్న పరిశోధన, అభివృద్ధి, తయారీ సామర్థ్యాలకు నిదర్శనంగా ఈ భాగస్వామ్యంగా సాక్ష్యంగా నిలుస్తుందని నివేదికల్లో స్పష్టం చేస్తున్నారు. యమహా ఆర్‌వై 01




భారతదేశంలో ప్రారంభిస్తే టీవీఎస్ ఐక్యూబ్, ఏథర్ రిజ్టా, బజాజ్ చేతక్, హీరో విడీ వీ1 వంటి ఈవీ స్కూటర్లకు గట్టి పోటినిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## స్పోర్ట్స్

# అతడు తెలివైన బౌలర్.. మాకు అద్భుతమైన ఆల్‌రౌండర్ దొరికినట్టే..!

ఐపీఎల్ 18వ సీజన్‌లో స్థాయికి తగ్గట్టు ఆడలేకపోయిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో రికార్డు స్కోర్‌తో అలరించింది. హెన్రిచ్ క్లాసెన్ వీరోచిత సెంచరీతో చెలరేగగా.. నిరుడు ఫైనల్లో తమను ఓడించిన కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో సమిష్టిగా రాణించిన కమిన్స్ సేన డిఫెండింగ్ ఛాంపియన్‌కు ఘోర పరాభవాన్ని కట్టబెట్టింది. అయితే.. యువ స్పిన్నర్ హర్ష్ దూబే సంచలన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యాట్రిక్ మిస్ అయిన ఈ కుర్రాడిపై హెడ్ కోచ్ డానియల్ వెటోరీ ప్రశంసల వర్షం కురిపించాడు. 'ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో హర్ష్ దూబే అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఆలస్యంగా జట్టులోకి వచ్చినప్పటికీ ఈ కుర్రాడు తన నైపుణ్యంతో ఆకట్టుకున్నాడు. అతడి ప్రదర్శన పట్ల టీమ్ మేనేజ్‌మెంట్ అంతా సంతోషంగా ఉంది. దూబే చాలా తెలివైన బౌలర్. పరిస్థితులను చక్కగా అర్థం చేసుకుంటాడు. అంతుకు తగ్గట్టుగా తన బౌలింగ్‌ను మార్చుకుంటాడు. కానీ, మారోజుల్లో మేము అతడిలా చేయలేకపోయాం. గత మూడు మ్యాచుల్లో దూబే తన బౌలింగ్‌తో అందరి మెప్పు పొందాడు. వచ్చే ఐపీఎల్ సీజన్ కల్లా అతడు మరింత రాటుదేలుతాడు. భారత ఏ జట్టు, దేశవాళీ క్రికెట్.. రూపంలో ఈ లెగ్ స్పిన్నర్‌కు అపారమైన అవకాశాలున్నాయి. సో.. హర్ష్ బౌలర్‌గానే



కాకుండా బ్యాటర్‌గానూ మెరుగవుతాడని ఆశిస్తున్నా. అదే జరిగితే ఆరెంజ్ ఆర్మీకి అద్భుతమైన ఆల్‌రౌండర్ దొరికినట్టే' అని కోల్‌కతాపై విజయం అనంతరం వెటోరీ వాఖ్యానించాడు. కోల్‌కతాపైనే కాకుండా ఆర్సీబీతో మ్యాచ్‌లోనూ దూబే తెలివిగా విరాట్ కోహ్లీ ని బోల్తా కొట్టించాడు. అతడిని బ్యాక్‌వర్డ్ దిశగా ఆడేలా చేసి వికెట్ సాధించి.. హైదరాబాద్‌కు బిగ్ వికెట్ అందించాడు.

### క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. జియో హాట్‌స్టార్‌లో భారత్-ఇంగ్లండ్ మ్యాచ్‌లు?

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. ఈ ఏడాది జూన్‌లో జరగనున్న ఇండియా- ఇంగ్లండ్ టెస్టు సిరీస్ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జియోహాట్‌స్టార్ సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అభిమానులు ఈ ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను జియోహాట్‌స్టార్ యాప్ అండ్ వెబ్ సైట్‌లో వీక్షించవచ్చు. కాగా వాస్తవానికి 2031 వరకు ఇంగ్లండ్‌లో జరిగే మ్యాచ్‌లను ప్రసారం చేసే అన్ని హక్కులను సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ కలిగి ఉంది. అయితే క్రిక్‌బజ్ రిపోర్ట్ ప్రకారం.. ఈ మార్క్యూ సిరీస్ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను జియో హాట్‌స్టార్‌కు సోనీ సబ్-లైసెన్స్ చేసినట్లు సమాచారం.ఈ ఒప్పందం రెండు కంపెనీల మధ్య దాదాపు నెల రోజుల చర్చల తర్వాత జరిగినట్లు సదరు క్రికెట్ వెబ్‌సైట్ తమ రిపోర్ట్‌లో పేర్కొంది. కాగా జియోహాట్‌స్టార్ ఇప్పటికే భారత్ హోమ్ సిరీస్‌లు, ఐసీసీ టోర్నమెంట్‌లు, ఐపీఎల్, ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రసార హక్కులను కలిగి ఉంది. ఇప్పుడు కొత్తగా ఇంగ్లండ్-భారత్ మధ్య టెస్టు సిరీస్ డిజిటల్ హక్కులను కూడా దక్కించుకుంది. ఇక ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో ఇదే తొలి సిరీస్. ఇంగ్లండ్ పర్యటన కోసం భారత జట్టు బీసీసీఐ ఇప్పటికే ప్రకటించింది. కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్ నేతృత్వంలో టీమిండియా ఇంగ్లండ్‌కు పయనం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వంటి సీనియర్లు టెస్టులకు వీడ్కోలు పలకడంతో యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ఇంగ్లండ్‌తో తలపడనుంది.



### క్వాలిఫయర్-1, ఫైనల్ ఆడే జట్లు ఇవే!




ఐపీఎల్-2025 ముగింపు దశకు వచ్చేసింది. గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌నకు అర్హత సాధించగా.. క్వాలిఫయర్-1 కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. లీగ్ దశ ముగిసే సరికి టాప్-2లో ఉన్న జట్లు ఈ పోరుకు అర్హత సాధిస్తాయన్న విషయం తెలిసిందే.

**ఆ రెండు మ్యాచ్‌ల ఫలితాలతో..**

సీజన్‌లో పద్నాలుగు మ్యాచ్‌లూ పూర్తి చేసుకున్న గుజరాత్.. తొమ్మిది గెలిచి 18 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. మిగిలిన మూడు జట్లకు లీగ్ దశలో ఒక్కో మ్యాచ్ మిగిలి ఉండగా.. ఓవరాల్‌గా సీజన్‌లో రెండు మిగిలి ఉన్నాయి. ఇందులో భాగంగా సోమవారం పంజాబ్ కింగ్స్- ముంబై ఇండియన్స్ తలపడనుండగా.. మంగళవారం నాటి పోరులో ఆర్సీబీ లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడుతుంది. ఈ మ్యాచ్ తర్వాత టాప్-2లో నిలిచి క్వాలిఫయర్-1 ఆడే జట్లు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచి ఎలిమినేటర్ మ్యాచ్ ఆడే జట్లు ఏవో తేలుతాయి. ఇక క్వాలిఫయర్-1లో ఓడిపోయిన జట్టు.. ఎలిమినేటర్ విజేతతో క్వాలిఫయర్-2లో తలపడుతుందన్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు, క్వాలిఫయర్-1 విజేత టైటిల్ పోరుకు అర్హత సాధిస్తాయి.

**ఫైనల్ ఆడే జట్లు ఇవే**

ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా క్వాలిఫయర్-1, ఫైనల్లో తలపడే జట్లపై తన అంచనా తెలియజేశాడు. పంజాబ్ కింగ్స్‌పై ముంబై, లక్నోపై ఆర్సీబీ గెలిచి పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాలు ఆక్రమిస్తాయని జోస్యం చెప్పాడు. అదే విధంగా.. ఈ రెండు జట్లే ట్రోఫీ కోసం ఫైనల్లో తలపడతాయని అంచనా వేశాడు. ఈ మేరకు తన యూట్యూబ్ చానెల్‌లో మాట్లాడుతూ.. "ముంబై పంజాబ్‌పై గెలవాలని పట్టుదలగా ఉంది. వాళ్లు గనుక గెలిస్తే టాప్-2లోకి వస్తారు. ఇది జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక ఆర్సీబీ కూడా అంతే. లక్నోపై ఆ జట్టు గెలిచే ఛాన్స్ ఎక్కువగా ఉంది. నా అంచనా ప్రకారం ముంబై- ఆర్సీబీ టాప్-2లో నిలుస్తాయి. అదే విధంగా ఈ రెండు జట్లే ఫైనల్లోనూ తలపడతాయి" అని మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు.






## కన్నప్పలో ప్రభాస్..
## రెబల్ స్టార్ పాత్ర నిడివిపై మంచు విష్ణు కామెంట్స్

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కించిన చిత్రం కన్నప్ప. ఈ మూవీ ఇప్పటికే రిలీజ్ కావాల్సి ఉండగా.. ప్రీ ప్రొడక్షన్ కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చేనెల 27న థియేటర్లలో సందడి చేయనుంది. రిలీజ్‌కు ఇంకా నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఈ సినిమా ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు మంచు విష్ణు. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన మంచు విష్ణు.. ప్రభాస్ రోల్ గురించి ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ 30 నిమిషాల పాటు అతిథి పాత్రలో కనిపిస్తారని మంచు విష్ణు తెలిపారు. కన్నప్ప 3 గంటల 10 నిమిషాల రన్‌టైమ్‌ను కలిగి ఉందని అన్నారు. కన్నప్ప పరివర్తనలో కీలక పాత్ర పోషించే దైవిక వ్యక్తిగా ప్రభాస్ నటించారని వెల్లడించారు. ఈ సినిమాను ఆధ్యాత్మిక మార్గంలో బయలుదేరే ఒక నాస్తికుడి గురించిన పౌరాణిక కథగా తెరకెక్కించినట్లు తెలిపారు. ప్రభాస్‌కు మోహన్ బాబుతో ముఖ్యమైన సన్నివేశాలు ఉన్నాయని వివరించారు. మోహన్ లాల్ పాత్ర 15 నిమిషాలకే పరిమితం అయినప్పటికీ.. బలమైన భావోద్వేగాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. కాగా.. ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ అతిథి పాత్రలలో కనిపించనున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి శ్రీ-కాళహస్తి అనే పాటను విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సాంగ్ మే 28న విడుదల కానుంది. ఈ భక్తి గీతంలో విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా పాడారు. ఈ పాటకు స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందించారు. ఆధ్యాత్మికంగా ఈ పాట ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా.. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, అర్పిత్ రంకా, ప్రీతి ముఖుందన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో వైరల్ అవుతోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా నవీన్ పొలిశెట్టికి ప్రమాదం కారణంగా ఆలస్యమైంది. తాజాగా మేకర్స్ చాలా రోజులకు రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 26న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ విడుదల చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తుండటం చూడొచ్చు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

**ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా..?**

రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై అంచనాలు అమాంతం చేస్తోంది.




## మ్యాడ్ స్క్వేర్ తర్వాత గ్యాంబ్లర్స్.. టీజర్ చూశారా?




మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల ఫేమ్ సంగీత్ శోభన్ హీరోగా రూపొందిన చిత్రం 'గ్యాంబ్లర్స్'. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ విడుదలైంది. ఒక ఐలాండ్‌లో జరిగే జూదం చుట్టూ ఈ మూవీ కథ తిరుగుతుంది. కేఎస్‌కే చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ప్రశాంతి చారులింగ హీరోయిన్‌గా, రాకింగ్ రాకేశ్ ముఖ్యపాత్రలో నటించారు. సునీత, రాజ్‌కుమార్ బృందావనం నిర్మించారు. నిర్మాణానంతర పనులు తుది దశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. టీజర్ చూస్తే కథలో అనేక థ్రిల్లింగ్ అంశాలతో పాటు ట్విస్ట్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉన్నాయి.

## అంచనాలు పెంచేసిన అడివి శేష్ డెకాయిట్




టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ హీరోస్‌లో అడివి శేష్ ఒకరు. ఇప్పటి వరకు ఆయన చేసిన చిత్రాలన్నీ కూడా వైవిధ్యంగా ఉంటాయి. అయితే ఈ హీరో నుండి సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ప్రస్తుతం మనోడు రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో ఒకటి గూఢచారి సినిమాకు సీక్వెల్ గా జీ2 కాగా, మరొకటి డెకాయిట్. ఈ రెండు సినిమాలు ఇప్పుడు షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఈ రెండు సినిమాల్లో ముందుగా జీ2 ముందు మొదలు కాగా, ఆ చిత్రమే ఫస్ట్ రిలీజవుతుందని అందరూ అనుకున్నారు. కాని జీ2 కన్నా ముందు డెకాయిట్ రిలీజ్ అవుతుంది. ఈ మూవీని డిసెంబర్ 25న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ ద్వారా తెలియజేశారు. మోస్ట్ అవెయిటెడ్ యాక్షన్ డ్రామాగా 'డెకాయిట్' రూపొందుతుండగా, దీనికి ఒక ప్రేమ కథ అనేది ట్యాగ్‌లైన్. షానిల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. తాజాగా మూవీ నుండి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో అడివి శేష్ తన నటనతో మరోసారి ఆకట్టుకున్నాడు. గ్లింప్స్ అయితే మూవీపై భారీ అంచనాలు పెంచేసింది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం కోసం సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శేష్ నటించిన క్షణం , గూఢచారి సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేసిన షానియల్ డియో డైరెక్టర్ గా ఈ డెకాయిట్ చిత్రం తెరకెక్కుతుండడం విశేషం.. సుప్రియ యార్లగడ్డ , సునీల్ నారంగ్ సంయుక్తంగా ఈ చిత్నాన్ని నిర్మిస్తున్నారు. మూవీ మాత్రం పెద్ద హిట్ అవుతుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ఆ మధ్య శృతి హాసన్ ఇందులో నటిస్తుందని పోస్టర్ ద్వారా తెలిపారు. కాని తర్వాత ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుందని తెలిసింది. డేట్స్ ఇష్యూతో పాటు అడివి శేష్ కూడా కారణం అని తెలుస్తోంది. అడవి శేష్, శృతి హాసన్‌ను కలిసి స్క్రీన్‌పై చూడొచ్చని అంచనాలు పెంచుకున్న ప్రేక్షకులకు నిరాశే మిగిలింది.

## సరికొత్త పోజులతో షేక్ చేస్తున్న రుహాణి శర్మ



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com